

## అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టు రట్టు

■ ఆరుగురు సభ్యుల అరెస్టు ■ భారీగా గంజాయి స్వాధీనం ■ వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 9 జనవరి 2026 | ■ 14 పేజీలు




మండలంలోని పొన్కల్ గ్రామ సమీపంలోని గోదావరి నదిపై నిర్మించిన సదర్మాట్ మినీ బ్యారేజ్ చివరి దశ పనులు చకచకా జరుగుతున్నాయి. 1.5 నీటి సామర్థ్యం గల ఈ బ్యారేజ్‌తో దిగువ భాగంలోని రైతులకు లబ్ధి జరగనున్నది. ఎగువ భాగంలోని రైతులకు ఎలాంటి లాభం లేకున్నా 1170 ఎకరాల వరకు భూమిని త్యాగం చేశారు. భూములు కోల్పోయిన రైతులకు 120 కోట్లు నష్టపరిహారం చెల్లించారు. కడెం, ఖానాపూర్ మండలాలతో పాటు జగిత్యాల జిల్లాకు సుమారు 18 వేల ఎకరాల వరకు సాగునీరు అందించడంతో భూములన్ని సస్యశ్యామలం కానున్నాయి. 120 కోట్ల వరకు భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించారు. బ్యారేజీ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. కేవలం విద్యుత్‌కు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వయంగా పనులను పర్యవేక్షిస్తూ సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ఇందులో భాగంగానే గురువారం ప్రజెక్టును సందర్శించి పనుల పురోగతిపై ఆరా తీశారు.

■ ప్రభాతసమాచారం, ప్రత్యేక ప్రతినిధి

- 676.50కోట్లతో బ్యారేజీ పనులు
- సీఎం చేతుల మీదుగా ప్రారంభం..
- 1.5టీఎంసీల నిల్వ సామర్థ్యంతో 18వేల ఎకరాలకు జలకళ
- యాసంగికి సాగు నీరందే అవకాశం
- తుదిదశకు చేరుకున్న విద్యుత్ పనులు
- కలెక్టర్ పర్యవేక్షణలో హెలిప్యాడ్, సభా ప్రాంగణ ఏర్పాట్లు

10

# ప్రారంభానికి సదర్‌మాట్ సిద్ధం



## ప్రెసిడెంట్ గారూ ఎలా ఉన్నారు?

■ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణను ఆత్మీయంగా పలకరించిన సీఎం రేవంత్ రెడ్డి

గాంధీభవన్‌లో గురువారం జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశానికి కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ హాజరయ్యారు. ఈ సమావేశానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డిని సుగుణ మర్యాదపూర్వకంగా పలకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుగుణనను ఆత్మీ యంగా "ఏమమ్మా ప్రెసిడెంట్ గారూ బాగున్నారా?" అంటూ పలకరిం చారు. సీఎం ఆత్మీయ స్వాగతంతో సుగుణ ముఖంలో చిరునవ్వు వెల్లివిరి సింది. సమావేశం అనంతరం సీఎంతో భేటీ అయిన సుగుణ జిల్లా అభి వృద్ధి, గిరిజన ప్రాంతాల సమస్యలు, ప్రజల సంక్షమ పథకాలు, రోడ్లు, తాగునీరు, ఉపాధి హామీ వంటి కీలక అంశాలపై సుగుణ ముఖ్యమంత్రితో చర్చించారు.

## అదే వరుస తీరని గోస

- యూరియా కోసం క్యూలైన్లు..
- తప్పని చెప్పుల వరుసలు..
- పొద్దంతా నిల్చున్నా శూన్యం
- అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు..




## సీఎం కప్




5

- క్రీడాకారులను వెలికితీయడమే లక్ష్యం
- ఉత్సాహంగా కదిలిన విద్యార్థులు
- క్రీడలు మానసిక అభివృద్ధికి దోహదం
- అట్టహాసంగా సీఎం కప్‌క్రీడా జ్యోతి ర్యాలీ
- సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీలో కలెక్టర్ రాజర్షి షా

సీఎం కప్-2026 క్రీడా పోటీల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా జ్యోతి ర్యాలీ గురువారం అట్టహాసంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్రీడా జ్యోతి వెలిగించి, జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ స్థానిక కొమురం భీం కూడలి వరకు కొనసాగింది. అనంతరం విద్యార్థుల మానవహారం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువ క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ప్రభుత్వం సీఎం కప్ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు.



## నా కొడుకు సినిమా హీరో అవుతాడనుకున్నా..!

- రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొడుకును తలచుకొని రోదించిన తండ్రి
- మంచిర్యాలో పట్టణంలో విషాద ఛాయలు

## కనిష్ఠం.. బయటికెళ్లాలంటే కష్టం

■ గిన్నెధరిలో అత్యల్పంగా 5.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు

## ఆదివాసీలు ఉన్నత విద్యను అభ్యసించి

# ఉన్నత స్థానాలకు ఎదగాలి

- యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
- త్వరలోనే యువతకు జాబ్ మేళా ఏర్పాటు
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ఇంద్రవెల్లి మండలం పట్టగూడలో దుప్పట్ల పంపిణీ



**ఇంద్రవెల్లి, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

మారుమూల ఆదివాసీ గ్రామ ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలు మెరుగుపరచాలని గురువారం ఇంద్రవెల్లి మండలం పట్టగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎస్పీ, ఉట్నూర్ అదనపు ఎస్పీలకు ఆదివాసీలు డప్పు వాయిద్యాల నడుమ, సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. అనంతరం దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీలు పిల్లలను ఉన్నత చదవులు చదించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలను సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత మాదకద్రవ్యాల వ్యసనాల బారిన పడకుండా, చదువుపై దృష్టి సారించి ఉన్నత చదువులను అభ్యసించి, తమ కుటుంబాలకు అండగా నిలవాలన్నారు. గంజాయి పండించడం, సేవించడం, విక్రయిండం లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ముత్తునూర్, మండపల్లి, కిన్నెర బిక్కు తాండ, శంకర్ గూడ, మల్లాపూర్, తుమ్మగూడ, దాదాపు 8 గ్రామాల ప్రజలు పాల్గొని దుప్పట్లను తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆదివాసీలు అన్ని రకాలుగా అభివృద్ధి చెంది ఉన్నత స్థానాలకు ఎదగాలని, గిరిజనులకు దుప్పట్లను అందజేశారు. అదేవిధంగా డయల్ 100 యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి ఎలాంటి సమాచారం ఉన్న డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలన్నారు. బాల్యవివాహాలను నిర్వహించకుండా ఉండాలన్నారు. బాబాలను, ఫకీర్లను, మంత్రగాళ్లను నమ్మకుండా ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించి వైద్య సహాయం పొందాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాలలో ఉద్యోగం వచ్చే విధంగా త్వరలోనే జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్, ఉట్నూరు సిఐ ప్రసాద్, ఇంద్రవెల్లి ఎస్ఐ సాయన్న, సర్పంచులు, గ్రామ పటేల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఐపీ స్టేడియంలో ఘనంగా పతంగుల పండుగ

- కాటన్ దారంతోనే సంక్రాంతి జరుపుకోవాలి
- చైనా మాంజా పక్షులు, ప్రజలకు ప్రాణ హాని
- అసిస్టెంట్ కలెక్టర్ సలోని చాబ్రా

**ఆదిలాబాద్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐపీ స్టేడియంలో పతంగుల పండుగను ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కలెక్టర్ సలోని చాబ్రా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ అనేది ఆనందం, ఐక్యతకు ప్రతీక అని, ప్రతి ఒక్కరూ సంతోషంగా, భద్రంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల భద్రత దృష్ట్యా కాగితపు పతంగులను మాత్రమే వినియోగించాలని, మాంజకు బదులుగా కాటన్ దారాన్ని ఉపయోగించాలని ఆమె పిలుపునిచ్చారు. మాంజ వలన పక్షలకు, ప్రజలకు కలిగే ప్రమాదాలను గుర్తించి అందరూ జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సంప్రదాయ పండుగలను బాధ్యతాయుతంగా జరుపుకోవడం ప్రతిపౌరుని కర్తవ్యమన్నారు. విద్యార్థులు పర్యావరణ హిత చర్యలను అలవర్చుకోవాలని, భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సునీత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్సీ కార్పొరేషన్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, వసతిగృహ విద్యార్థులు పాల్గొన్నారు.





## విద్యార్థుల్లో ఆంగ్ల నైపుణ్యాలను పెంపొందించాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

నార్నూర్ ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంగ్లీష్ ఫౌండేషన్ అభ్యసన నైపుణ్యాలు, తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు పోటీ ప్రపంచంలో రాణించాలంటే ఆంగ్ల భాషపై పట్టు సాధించడం ఎంతో అవసరమని తెలిపారు. దీనికోసం ప్రవేశపెట్టిన 'ఇంగ్లీష్ ఫౌండేషన్ అభ్యాస కార్యక్రమాన్ని పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఒకటి నుండి ఐదవ తరగతి విద్యార్థులకు ప్రణాళికలతో బోధన చేపట్టి, ఆంగ్లం సబ్జెక్టు పై పరీక్షలు నిర్వహించి నైపుణ్యాల నివేదికను సమర్పించాలని ఆదేశించారు. నార్నూర్ బ్లాక్ పరిధిలోని పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కింద నిర్దేశించిన లక్ష్యలను చేరుకోవడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, కో-ఆర్డినేటర్ అజయ్, వివిధ మండలాల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## స్టడీ మెటీరియల్ అందజేత

**ముథోల్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

మోహన్ రావు పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఆష్ట గ్రామంలో మాజీ మండల అధ్యక్షులు సుభాష్ జాదవ్ సహకారంతో అష్ట జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. అదే విధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని మానసకు సైకిల్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## చైనా మాంజాతో అపాయం

### చైనా మాంజాలు వాడొద్దు

### చైనా మాంజాపై విద్యార్థులకు అవగాహన

**జన్నారం, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కలమడుగు వివేకానంద పాఠశాలలో ఇంధన్‌పల్లి రేంజ్ అధికారి లక్ష్మనారాయణ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్షుల ప్రాణాలకు ముప్పు తెచ్చే చైనా మాంజాను వాడకూడదని సూచించారు. చైనా మంజాతో మనుషులకు, పక్షులు, జంతువులకు హాణి కలిగే అవకాశం ఉందన్నారు. అడవుల్లో నిప్పు పెట్టడం వల్ల కలిగే అనర్థాల గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. అడవిలో మంటలు చెలరేగడం వల్ల అమూల్యమైన వృక్షసంపద కాలిపోవడమే కాకుండా, ఎన్నో వన్యప్రాణులు ప్రాణాలు కోల్పోతాయని,



పక్షల ఆవాసాలు దెబ్బతింటాయని తెలిపారు. ఇది పర్యావరణ సమతుల్యతను దెబ్బతీస్తుందని, అడవుల సంరక్షణ అందరి బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి రవి, గ్రామ పెద్ద బొంతల మల్లేష్, పాఠశాల కరస్పాండెంట్ సతీష్ గౌడ్, బీట్ అధికారులు తన్వీర్ పాష, రాజేశ్వర్, పాఠశాల ఇంచార్జీ తిరుపతి, మహేష్ పాల్గొన్నారు.

## 9వ తేదీ నుండి 5వ బ్యాచ్ శిక్షణ కోసం దరఖాస్తుల స్వీకరణ

### మంచిర్యాల టాస్క్ రీజనల్ సెంటర్ మేనేజర్ పి.రాకేష్

**మంచిర్యాల, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో 9వ తేదీ నుండి 5వ బ్యాచ్ శిక్షణ కొరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని టాస్క్ రీజనల్ సెంటర్ మేనేజర్ పి.రాకేష్ తెలిపారు. 30 రోజుల పాటు ఉపాధి నైపుణ్యాల మెరుగుదల, పరిశ్రమల సంబంధిత నైపుణ్యత, ఉపాధి అవకాశాల కల్పన అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణలో జావా, పైతాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్, ఇంటర్వ్యూ స్కిల్స్, బూట్ స్ట్రాప్, వెబ్ డెవలప్మెంట్ అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు 18- 33 సంవత్సరాల మధ్య వయసు కలిగి, ఏదేని డిగ్రీ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. 17వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 7989733351నంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.












### భద్రతా నియమాలు పాటిస్తూ

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలి

- రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత
- రోడ్డు భద్రత నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చు
- రోడ్డు భద్రతతో పాటు చదువుపై దృష్టిసారించాలి
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- ఆలోచింజేసిన విద్యార్థుల నాటికలు, ప్రదర్శనలు..
- పట్టణంలో రహదారి భద్రతా మాసోత్సవాలు..

**ఆదిలాబాద్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**
రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించినప్పుడే అమూల్యమైన మానవ ప్రాణాలను కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెంబర్ఉ1లో నిర్వహించిన “2026 జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు” అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు రోడ్డు భద్రతపై ప్రదర్శించిన నాటికలు, ఉపన్యాసాలు అందరినీ ఆలోచింపజేశాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై అవగాహన కేవలం పెద్దలకే కాకుండా చిన్ననాటి నుంచే విద్యార్థులకు కలగాలనే ఉద్దేశంతో పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అతివేగం అత్యంత ప్రమాదకరమని, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు వివరించాలని కోరారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపకూడదని హెచ్చరించారు. రోడ్డు సంకేతాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తుచేశారు. రోడ్డు భద్రతతో పాటు చదువుపై కూడా దృష్టి సారించి, రాబోయే పదవ తరగతి పరీక్షల్లో కష్టపడి చదివి జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు, విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, మండల విద్యాధికారి సోమయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీలాదేవి, కోఆర్డినేటర్ తిరుపతి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### శాంతి భద్రతల

# పరిరక్షణకు చర్యలు

### ముథోల్ సీఐ రవీంద్ర నాయక్

**ముథోల్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**
ముథోల్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ముథోల్, బాసర, తానుర్, లోకేశ్వరం మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు నిరంతరం పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సిఐ రవీంద్ర నాయక్ అన్నారు. ముథోల్ సర్కిల్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చిన సిఐని ముథోల్, బాసర, తానూర్, లోకేశ్వరం ఎస్ఐలు బిట్ల పెర్సిస్, నవనీత్ రెడ్డి, జుబేర్, అశోక్‌లు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆనంతరం ఎస్ఐలతో సిఐ సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌ల వారిగా నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసులు పెండింగ్‌లో లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విదంగా శాంతి భద్రతల పరిరక్షణలో కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు.




# సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**ముథోల్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**
భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ మిల్లులో నిర్వహించనున్న సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే రామరావ్ పటేల్, బీజేపీ జిల్లా అధ్యక్షులు రితిష్ రాథోడ్ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి కేంద్రమంత్రి హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ రావాల్సి ఉండగా ఢిల్లీలో ఐర్లాండ్ ప్రతినిధి బృందంతో అత్యవసర భేటీ ఉండడంతో ఆయన కార్యక్రమం రద్దయిందని తెలిపారు. సన్మాన కార్యక్రమం యధావిధిగానే కొనసాగుతుందని బీజేపీ నాయకులు కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పెద్ద మొత్తంలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమానికి బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ ఎంపీ నగేష్ హాజరవుతారని తెలిపారు.

# విద్యార్థులకు గుణత్మక విద్యానందించాలి

**పెంచికల్‌పేట్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**
మండలం మోట్లగూడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ సందర్శించి విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు గుణత్మక విద్యను అందించాలని, మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య భోదన చేయాలని తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వ్యక్తి గత పరిశుభ్రత అవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు.





### ముథోల్ సీఐని కలిసిన

# సర్పంచులు, నాయకులు

**ముథోల్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**
ముథోల్‌లో సర్కిల్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బదిలీపై వచ్చిన సిఐ రవీంద్ర నాయక్‌ను గురువారం ఆయా పార్టీల నాయకులు, సర్పంచ్‌లు, యూత్ సభ్యులు, సిఐని మర్యాద పూర్వకంగా కలిసి, సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్స గౌడ్, రాజేష్ బాబు, ముథోల్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు కల్లేద కిష్టయ్య, బిజేపి మండల అధ్యక్షుడు కోరి పోతన్న, సర్పంచ్‌లు గంగాధర్, కరిపే రమేష్, ఆత్మస్వరుప్, దూమ నాయక్, మాజీ సర్పంచ్ లు ఉమా సత్యనారాయణ, యూత్ సభ్యులు చింటు, శ్రీకాంత్, అంజయ్య,వెంకటి, శంకర్, గోనె సాయినాథ్, వడ్ల రాజ్యం, నాయకులు శ్యాంరావ్, సత్యం, ధర్మపురి శ్రీనివాస్, పోతన్న, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి



- నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి
- అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలి
- వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షెట్టిపేట, జనవరి 8 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఆసుపత్రిలో చేపట్టిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని లక్షట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న పోస్టుమార్టం గది నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోస్టుమార్టం గది నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని అవుట్ పేషంట్, ల్యాబ్, వార్డులు, పరిసరాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఓపిలో నమోదు అవుతున్న అనారోగ్య సమస్యల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికరిస్తూ సాంకేతిక పరికరాలను సమకూర్చి ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రసుత వాతావరణం దృష్ట్యా అధికంగా వచ్చే జలుబు, జ్వర పీడితులకు వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ క్రీడాకారులను వెలికితీయడమే లక్ష్యం

- క్రీడాజ్యోతిని వెలిగించిన కలెక్టర్ రాజర్షి షా
- ఉత్సాహంగా కదిలిన యువత, విద్యార్థులు
- క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి దోహదం
- అట్టహాసంగా సీఎం కప్-2025 క్రీడా జ్యోతి ర్యాలీ
- సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీలో కలెక్టర్ రాజర్షి షా









**ఆదిలాబాద్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

సీఎం కప్-2025 (రెండో ఎడిషన్) క్రీడా పోటీల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా జ్యోతి (టార్చ్ రిలే) ర్యాలీ గురువారం అట్టహాసంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్రీడా జ్యోతి వెలిగించి, పచ్చజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ స్థానిక కొమురం భీం కూడలి వరకు కొనసాగింది. అనంతరం విద్యార్థులు మానవహారం ప్రదర్శించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని యువ క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ప్రభుత్వం సీఎం కప్ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. జిల్లాలోని యువత పెద్ద సంఖ్యలో ఈ పోటీల్లో పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. 'రూరల్ టు గ్లోబల్' నినాదంతో గ్రామీణ స్థాయి క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే సీఎం కప్ లక్ష్యమని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, గెలవడమే కాదు పాల్గొనడమే ముఖ్యమని అన్నారు. జిల్లాలోని విద్యార్థులు అధిక సంఖ్యలో పేర్లు నమోదు చేసుకొని పోటీల్లో పాల్గొనాలని సూచించారు. సీఎం కప్ పోటీలను ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామీణ స్థాయిలో, 28 నుంచి 31 వరకు మండల స్థాయిలో ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయిలో, 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలను ఫిబ్రవరి 19 నుంచి 26 మధ్య నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మొత్తం 44 క్రీడాంశాలలో పోటీలు జరుగుతాయని వివరించారు. గత సీఎం కప్ పోటీల్లో జిల్లా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మెరుగైన ప్రతిభ కనబరిచి పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు. క్రీడలను జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను క్రీడల్లో ముందుకు తీసుకెళ్లేలా ప్రోత్సహించాలని సూచించారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా, అధికారులు సమన్వయంతోసీఎం కప్ పోటీలను సమన్వయంతో విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, ఎల్డిఎం ఉత్పల్ కుమార్, వివిధ శాఖల అధికారులు, క్రీడా కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




## నకిలీ ఆధార్, నివాస ధృవీకరణ పత్రాల కేసులో ఒకరు అరెస్ట్

### వివరాలు వెల్లడించిన సీఐ ఇచ్చోడ రమేష్

**ఇచ్చోడ, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ ఆధార్ కార్డు, నివాస ధృవీకరణ పత్రాలు జారీ చేసిన కేసులో నర్వాడే నాగ్‌సేన్, నక్సన్ (30)జామిడి గ్రామం, ఇచ్చోడను అదుపులోకి తీసుకున్నట్లు ఇచ్చోడ సీఐ రమేష్ తెలిపారు. నిందితుడు తాను పనిచేసే ఆధార్ సెంటర్‌లో మహారాష్ట్రకు చెందిన థడ్ రోహిత్ బాపుకు డబ్బులు తీసుకుని సిరికొండ మండల పొన్న గ్రామానికి చెందిన వాడుగా నకిలీ పత్రాలు ఇప్పించాడని తెలిపారు. ఈ పత్రాల ఆధారంగా రోహిత్ అస్సాం రైఫిల్స్ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడంతో విచారణలో నకిలీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. గురువారం నిందితుడిని అరెస్ట్ చేసి నట్టు రూరల్ రమేష్ పేర్కొన్నారు.నిండుతులను రిమాండ్‌కు తరలించామని, అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

## నేడు భైంసాకు ఎంపీ ఈటెల రాజేందర్ రాక

**ముథోల్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**



నేడు భైంసా పట్టణంలో నిర్వహించనున్న సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ ఈటెల రాజేందర్ హాజరుకానున్నట్లు ఎమ్మెల్యే రామరావ్ పటేల్ తెలిపారు. కార్యక్రమానికి బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలన్నారు.

# నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి కల్యాణ లక్ష్మికి దరఖాస్తు

- నలుగురిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు
- వివరాలు వెల్లడించిన ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్



**గుడిహత్నూర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

కల్యాణ లక్ష్మి కోసం ఇద్దరు మైనర్ బాలికల నకిలీ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి ఆపై కల్యాణ లక్ష్మికి దరఖాస్తు చేసిన నలుగురిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. వివరాలు వెల్లడించారు. ఆమె వెల్లడించిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మీ సేవలో ఆపరేటర్‌గా పనిచేసే ములజ్కర్ శరద్ తక్కువ వయస్సులో పెళ్లయిన అమ్మాయిల బోనఫైడ్, ఎస్ఎస్‌సి మెమోలలో పుట్టిన తేదీలను ఫోర్జరీ చేసి కళ్యాణ లక్ష్మికి అర్హత లేకపోయినా దరఖాస్తు చేస్తున్నాడనే పక్కా సమాచారంతో ఎస్సై శ్రీకాంత్‌కు సమాచారం అందగా ఎస్సై తన సిబ్బందితో మీ సేవను తనిఖీ చేయగా మన్నూర్ గ్రామానికి చెందిన ఇంగ్లే అంజలికి సంబంధించిన కల్యాణలక్ష్మి దరఖాస్తుతో పాటు ధ్రువీకరణ పత్రాలు లభించాయి. పత్రాలను పరిశీలించగా అంజలి పత్రాలపై జెడ్పిఎస్ఎస్ మన్నూర్‌లో చదివినట్లు బోనఫైడ్ సర్టిఫికెట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల గుడిహత్నూర్ కదం మౌనిక అనే అమ్మాయి పేరు మీద నకిలీ బోనఫైడ్ సర్టిఫికెట్ లు సృష్టించినట్లు ఆధారాలు లభించాయన్నారు. వెంటనే ఎస్ఐ శ్రీకాంత్ మైనర్ అమ్మాయిలను విచారించగా మన్నూర్ గ్రామానికి చెందిన జాదవ్ గణేష్ సహాయంతో పుట్టిన తేదీలను మార్చి నకిలీ పత్రాలు సృష్టించి కల్యాణ లక్ష్మికి అర్హత లేకున్నా వారి పేరు మీద దరఖాస్తులు చేయించి వారి వద్ద నుండి రూపాయలు ఇరువై వేలు వసూలు చేశారని తెలిపారు. ఈ విధంగా ప్రభుత్వం, ప్రజలను మోసం చేసి అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నామని శరద్ గణేష్ అంగీకరించారని ఏఎస్పీ కాజల్ సింగ్ తెలిపారు. మండలంలో ఎవరైనా తప్పుడు పత్రాలు సృషిస్తూ ప్రభుత్వాన్ని మోసం చేసే పనులు చేస్తే సహించమని తప్పుడు పనులు చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

### మాజీ జిల్లా గ్రంథలయ చైర్మన్ యాదవ్‌రావ్



**జైనూర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని మాజీ జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ యాదవ్‌రావ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మార్లవాయిలో కమ్యూనిటీ భవనం, తాగునీరు, గుస్సాడీ భవనం, డార్ఫ్ రీడింగ్ రూం, పద్మశ్రీ గుస్సాడీ రాజుకు ఆసిఫాబాద్‌లో గృహం మంజూర అయిందని చెప్పారు. వాటి కోసం సుమారు 20 కోట్లు ప్రభుత్వం వెచ్చించిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో మార్లవాయి అభివృద్ధి జరుగలేదని కొందరు దుష్ప్రచారం చేయడం సరికాదని చెప్పారు. ప్రజలు వాటిని నమ్మే స్థితిలో లేరని తెలిపారు. మార్లవాయిలో అప్పటి రాష్ట్ర గవర్నర్ నరసింహన్ పర్యటించడంతో ప్రభుత్వం ఈ గ్రామంలో అనేక రకమైన అభివృద్ధి పనులు మంజురు చేసిందని అన్నారు. మార్లవాయి అభివృద్ధి కోసం కేటాయించిన నిధుల పత్రాలను ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు ఎందుకు చూపుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఆదివాసీ జాతుల మధ్య చిచ్చు పెట్టేందుకే పాలకవర్గం యత్నిస్తోందని విమర్శించారు. పదేళ్ల క్రితం కాంగ్రెస్ పాలన ఉన్నప్పుడు మార్లవాయి అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోలేదని చెప్పారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం కేసీఆర్ పాలనలో మార్లవాయిలో అభివృద్ధి పనులు కొనసాగాయని చెప్పారు. తాగునీటి సదుపాయం, మిని ట్యాంక్ బండ్, ఆశ్రమోన్నత పాఠశాలకు ఆదనపు గదులు, సీసీ రోడ్లు వంటి పనులు బీఆర్ఎస్ హయాంలో జరిగాయని వివరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే డార్ఫ్ వర్ధంని అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సర్పంచ్ సోనేరావ్, మాజీ సర్పంచ్ కినక రాంషావ్, పర్చకీ హన్మంత్‌రావ్, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్‌ను కలిసిన నారాయణ రావు పటేల్

**ముథోల్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మాజీ ఎమ్మెల్యే తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నారాయణ రావు పటేల్ తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులను ఆయన వివరించారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ పనితీరు, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ యొక్క ప్రణాళికలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను సంక్షేమ పథకాల అమలు తదితర విషయాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు.





# అదే వరుస తీరని గోస

- యూరియా కోసం క్యూలైన్లు..
- తప్పని చెప్పుల వరుసలు..
- పొద్దంతా నిల్చున్నా దొరకని సంచులు
- అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు





**ముథోల్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

యూరియా కోసం క్యూలైన్లు.. తప్పని చెప్పుల వరుసలు.. పొద్దంతా నిల్చున్నా దొరకని సంచులు.. రైతుల నిరసనలు.. అక్కడక్కడా ఆగ్రహ జ్వాలలు.. ఇప్పటికీ ఇవి నిత్యకృత్యంగా మారాయి. ముథోల్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో గురువారం రైతు కుటుంబాలు యూరియా కోసం ఎక్కడికక్కడ క్యూలైన్లు కట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరువులను రైతులకు సకాలంలో అందించాలనే లక్ష్యంతో పంపిణీ చేస్తున్నప్పటికీ ముథోల్ మండలంలో ఎరువుల కొరత తీవ్రమైంది. ముథోల్ ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని ఆష్ట గ్రామంలో యూరియా ఎరువుల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సమాచారం తెలుసుకొని రైతులు పెద్ద సంఖ్యలో ఉదయం ఐదు గంటల నుంచి సొసైటీ ఆఫీస్ వద్ద పంపిణీ సిబ్బంది కోసం ఎదురు చూశారు. సొసైటీ సిబ్బంది కోసం ఎదురుచూస్తూ చెప్పులను వరుస క్రమంలో ఉంచారు. ప్రస్తుత సీజన్‌లో రైతులకు అవసరత ఎక్కువ ఉండటంతో యూరియా బ్యాగులు తక్కువ రావడం రైతుల ఆందోళన గురి చేసింది. దీంతో చుట్టుపక్కల గ్రామాల రైతులు సైతం సహకార సొసైటీ భవనం వద్దకు చేరుకున్నారు. బ్యాగులు తక్కువ రైతులు ఎక్కువ కావడంతో ఎరువుల పంపిణీ గిడ్డంగి వద్ద తోపులాటతో పాటు గందరగోళం దారితీసింది మరొకవైపు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు సముదాయించడంతో సొసైటీ సిబ్బంది పంపిణీ కొనసాగింది. ప్రైవేటు వ్యాపారులకు యూరియా సరఫరా చేస్తూ సొసైటీలకు సకాలంలో అందించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. సొసైటీ గోదాంలో ఉన్నవి 900 బస్తాలు కాగా, రైతులు అవసరం ఎక్కువ, సహకార సంఘం సొసైటీ గోదాంలో బస్తాలు తక్కువ ఉండడంతో రైతులకు ఇబ్బందులు తప్పలేదు. ప్రైవేట్ వ్యాపారుల వద్ద నుంచి ఒక్కొక్క బస్తా కొనుగోలు చేయాలంటే 400 రూపాయల వరకు చెల్లించి కొనుగోలు చేయాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు . ఈ సహకార సంఘం పరిధిలో ఒక్కొక్క బస్తాకు 267 రూపాయలు చొప్పున రైతులకు విక్రయించారు. ఒక్కొక్క రైతుకు ఎకరానికి ఒక బ్యాగు చొప్పున పంపిణీ చేశారు. దీంతో పలువురు రైతులు సబ్సిడీ ఎరువులు అందక రైతులు వెనుతిరిగి వెళ్లారు. ఈ విషయమై స్థానిక ముథోల్ సహకార సంఘం సొసైటీ సీఈఓ భూమయ్యను వివరణ కోరగా రెండు రోజుల్లో యూరియాను సరఫరా చేస్తామని తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దన్నారు.



## ఓటరు జాబితా

# సరిచేయాలని ర్యాలీ

### భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్‌కు వినతి పత్రం అందజేత

**ముథోల్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా భైంసాలో ఇటీవల అధికారులు వార్డుల వారిగా ప్రకటించిన ముసాయిదా ఓటర్ జాబితా లోపభూ ఇష్టంగా ఉందని బీజేపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారుల తీరును తప్పుపడుతూ గురువారం భైంసాలో ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని ఆయా వార్డుల జాబితాలో సంబంధంలేని వ్యక్తుల పేర్లను చేర్చుతూ జాబితాలను రూపొందించారని ఆరోపించారు. ఓవర్గ రాజకీయ పక్షం నాయకులకు తలోగ్గిన అధికారులు ఇలాంటి తప్పులతడకగా ఉన్న ఓటర్ జాబితాలను రూపొందించాలని అనుమానం వ్యక్తం చేశారు. ఒకవర్గం నివాసాల ఇంటి నెంబర్లపై పై సంబంధం లేని మరో వర్గం పేర్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ఓటరు జాబితాలను వార్డుల వారిగా సవరించాలని డిమాండ్ చేశారు.

# ఐకేపీ ఆధ్వర్యంలో నూతన సర్పంచ్‌లకు సన్మానం



**జన్నారం, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండల ఐకేపీ భవన ఆవరణలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను శాలువాలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమం మండల సమాఖ్య అధ్యక్షురాలు వరలక్ష్మ మాట్లాడుతూ తను ఈ స్థాయికి రావడానికి కారణం మహిళా సంఘం గ్రూప్‌లో సభ్యత్వం ఉండడమే కారణమని మహిళలు తలచుకుంటే ఏదైనా సాధించవచ్చని మహిళలు అన్ని రంగాలలో ముందుకు పోవాలని ఆమె అన్నారు కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం లలితకుమారి మాట్లాడుతూ జన్నారం మండలంలో 29 గ్రామ పంచాయతీలకు గాను 16 గ్రామ పంచాయతీలలో మహిళలు సర్పంచులుగా గెలవడం తమకు ఎంతో సంతోషంగా ఉందని ఇది మహిళా శక్తికి నిదర్శనమని అన్నారు. మహిళలు సర్పంచ్లుగానే కాకుండా అన్ని రంగాలలో ముందుకు పోవాలని ఆమె అన్నారు.

## అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్‌గా

# రమేష్ బాధ్యతల స్వీకరణ



**బెల్లంపల్లి, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి విద్యుత్ శాఖ రెవెన్యూ ఆఫీస్‌లో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్‌గా పీ.రమేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. శాఖాధికారులు, ఉద్యోగ సంఘ నాయకులు, సహోద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అయన మాట్లాడుతూ.. బిల్లింగ్, కలెక్షన్ ప్రక్రియల్లో లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటానని వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా కార్యాచరణ ఉంటుందన్నారు.



## మార్లవాయిలో సీఎం

# ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

**జైనూర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

జైనూర్ మండలంలోని మార్లవాయి గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.91 లక్షల నిధులకు కృతజ్ఞతగా సర్పంచ్ కనక ప్రతిభ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క చిత్రపటాలతో కూడిన ఫ్లెక్సీకి గ్రామస్తులతో కలసి క్షీరాభిషేకం చేశారు. ఈ నిధులతో ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజబెత్ల కాంస్య విగ్రహాల ప్రతిష్టాపనతో పాటు స్మృతి వనం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీంతో గ్రామానికి చారిత్రక ప్రాధాన్యత పెరుగుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. దశాబ్దాల నిర్లక్ష్యానికి ముగింపు పలికిన ఈ నిధులు గ్రామ అభివృద్ధికి కొత్త దిశ చూపనున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపటేల్ భగవంత్ రావు, ఉపసర్పంచ్ రాజేశ్వర్, వార్డు సభ్యులు సోయం రాజు, పార్వతి, గణపత్, సీత, భరత్, రాము, మరు శ్రీకాంత్, సోనేరావు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుప్పట్లు అందజేత

**ఆదిలాబాద్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

మావల మండలం కుమ్రంభీం కాలనీకి చెందిన ఆదివాసీ విద్యార్థులకు గురువారం సామజిక కార్యకర్త పద్మావతి సుమారు 30 దుప్పట్లను అందజేశారు. వారికి ఎప్పటికి అండగా ఉంటామని హమిచ్చారు. అదే విధంగా నూతనంగా ప్రారంభమైన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లల కోసం తాత్కాలిక మరుగు దొడ్ల నిర్మాణానికి రూ.5 వేల విరాళాన్ని అందజేశారు.



# గంజాయి పట్టివేత.. ముగ్గురిపై కేసు నమోదు




**కన్నెపల్లి, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా గంజాయి పట్టుబడటంతో ముగ్గురు పై కేసు నమోదు చేసినట్లు తాండూర్ సీఐ దేవయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సబ్ స్టేషన్ వద్ద కన్నెపల్లి ఎస్సై భాస్కర్ రావు సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పక్క గంజాయి సరఫరా జరుగుతుందని ముందస్తు సమాచారం ఉండడంతో పకడ్బందీగా వాహనాలను తనిఖీ చేస్తుండగా.. బైక్ పై ఉన్న ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండి పోలీస్ సిబ్బందిని చూసి పారిపోయారు. వెంటనే అనుమానం వచ్చి వెంబడించి సుందిళ్ల ప్రభాకర్, రౌతు మారుతి పట్టుకొని తనిఖీ చేయగా 20 గ్రాముల గంజాయి పట్టుబడింది. వారిని విచారించగా బెల్లంపల్లిలోని రాడగంబాల బస్తికి చెందిన పిడుగురాళ్ల చందర్ మాకు విక్రయించదని చెప్పడంతో వారిని వెంటబెట్టుకొని వెళ్లి బెల్లంపల్లిలోని అతని ఇంటి వద్ద కన్నెపల్లి ఎస్సై సిబ్బందితో వెళ్లి తనిఖీ చేయగా అతని వద్ద 200 గ్రాముల గంజాయి పట్టుబడింది. వారిని పోలీస్ కన్నెపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి ముగ్గురు పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి కేసులో చాకచక్యంగా వ్యవహరించిన కన్నెపల్లి ఎస్ఐ భాస్కర్ రావును తాండూర్ సీఐ దేవయ్య అభినందిస్తూ మండలంలో గంజాయి, ఇతర మారక ద్రవ్యాలు విక్రయించడం చట్టరీత్యా నేరమని, ఎవరికైనా వాటి గురించి సమాచారం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.



### నిరుపేదలకు అండగా
## పోలీస్ యంత్రాంగం

**కెరమెరి, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

నిరుపేద కుటుంబాలకు పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కెరమెరి ఎస్సై మధుకర్ అన్నారు. గురువారం పోలీసులు 'మీ కోసం' కార్యక్రమంలో భాగంగా కేస్లాగుడ గ్రామపంచాయితీ చిన్నూగుడలో పర్యటించి కొలం ఆదివాసీ నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. నిషేధిత మాదక ద్రవ్యాలకు గంజాయికి దూరంగా ఉండలని వాటి వలన కలిగే నష్టాలపై ఆయన అవగాహన కల్పించారు.

## బెల్లం వ్యాపారిపై కేసు

**ఇచ్చోడ, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

సిరికొండ మండల కేంద్రంలో బెల్లం, పటిక విక్రయిస్తున్న మొహ్మద్ ఖలీద్‌పై ఇచ్చోడ ఎక్సైజ్ సీఐ జుల్ఫీకర్ అహ్మద్ గురువారం కేసు నమోదు చేశారు. బెల్లం, పటిక స్వాధీనం చేసు కున్నారు. ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. కొంతకాలంగా ఖలీద్ అనే కిరాణా వ్యాపారి గుడుంబా తయారు చేయడానికి ఉపయోగించే బెల్లం, పటిక విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. 195 కిలోల బెల్లం, 2కిలోల పటిక స్వాధీనం చేసుకుని వ్యాపారిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. గుడుంబా తయారీ కోసం ఉపయోగించే బెల్లం, పటికను విక్రయించే వారిపై కేసులు నమోదు చేసి బైండోవర్ చేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో బెల్లం, పటిక విక్రయించేవారి వివరాలు తెలుపాలని సూచించారు.

### జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో
## రామకృష్ణాపూర్ వాసి మృతి

**రాకృష్ణాపూర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని రైల్వే స్టేషన్ టికెట్ బుకింగ్ హాల్‌లో వడ్లూరి కుమార్(35) అనే దినసరి కూలీ మృతి చెందాడు. ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ తిరుపతి తెలిపిన ప్రకారం.. మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌కు చెందిన కుమార్ కూలీ పని మీద జమ్మి కుంట పట్టణానికి వచ్చాడు. రెండు నెలల నుంచి కూలీ పనులు చేసుకుంటూ రాత్రి సమయంలో రైల్వే స్టేషన్‌లో ఉంటున్నాడు. బుధవారం రాత్రి కుమార్ మృతి చెందాడు. శవాన్ని జమ్మికుంట ప్రభుత్వ దవాఖానలోని మార్చురీలో భద్రపరిచినట్లు చెప్పారు. కుమార్ మృతికి గల కారణాలు పోస్టుమార్టం రిపోర్టులో తెలుస్తాయని పేర్కొన్నారు. మృతుడికి భార్య స్వప్న, ఇద్దరు పిల్లలున్నారు.

### స్లాబ్ పెచ్చులూడి ఇద్దరు
## విద్యార్థులకు స్వల్పగాయాలు

**చింతలమానేపల్లి, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం-2 భవనం పెచ్చులూడి ఇద్దరు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం అంగన్వాడీ కేంద్రం సమీప జీవీవీకే పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్ అక్కడి విద్యార్థు లను అంగన్వాడీ కేంద్రంలో ఉంచి గ్రామంలో ఓ కార్యక్రమానికి వెళ్లాడు. విద్యార్థులు మెట్ల వద్ద ఆడుకుంటుండగా స్లాబ్ పెచ్చులూడిపడి ఒకటో తరగతి విద్యార్థిని మెర్పల్లి అశ్వతి, రెండోతరగతి విద్యార్థిని శివానికి స్వల్ప గాయాలయ్యాయి. ఘటనా స్థలాన్ని ఏఅధికారి పరిశీలించకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ అరుణ ను సంప్రదించగా.. ఘటన అంగన్‌వాడీ కేంద్రంలో చోటు చేసుకున్నా గాయాలపాలైనవారు తమ విద్యార్థులు కాదని తెలిపారు.

# 'ఆయన' బాటలో 'ఆమె' గంజాయి దందా

### మధ్యప్రదేశ్ నుంచి నిజామాబాద్‌కు తరలింపు
### జిల్లా కేంద్రంలో ఐదుగురి నిందితుల అరెస్ట్

**నేరడిగొండ, జనవరి 8 (ప్రభాత సమాచారం)**



భర్త చేస్తున్న అక్రమ గంజాయి రవాణాను గమనించింది. కొన్నిసార్లు తోడుగా వెళ్లి గంజాయి రవాణాలో భాగమైంది. కొన్నేళ్ల పాటు ఇద్దరూ అక్రమ దందాను కొనసాగించారు. అయితే, రెండు నెలల క్రితం భర్త అనారోగ్యంతో చనిపోగా, భార్య మాత్రం గంజాయి రవాణా కొనసాగిస్తోంది. తీరా నిజా మాబాద్ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడటంతో ఆమె వ్యవ హారం బట్టబయలైంది. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మం డలం దేవులతండా గ్రామానికి చెందిన పూజాపవార్ గురువా రం జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గంజాయితో పట్టుబ డింది. ఆమె భర్త దేవ్‌రాజ్ కొన్నేళ్లు గా గంజాయి అక్రమ రవాణా కొనసాగించి రెండు నెలల కిందట మరణించాడు. ఇద్దరు పిల్లలు ఉన్న పూజాపవార్ కుటుంబ పోషణ కోసం భర్త కొనసాగించిన మార్గాన్ని అనుసరించింది. ఆమెకు ఆది లాబాద్ జిల్లా కుప్టి (కే)గ్రామానికి చెందిన దుర్పాదబాయి జాదవ్ తోడైంది. దీంతో మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని సిర్‌పూర్ పట్టణంలో కిలో గంజాయి ధర తక్కువగా ఉండడంతో పూజాపవార్, దుర్పాదబాయి జాదవ్ కొనుగోలు చేస్తుంటారు. అనంతరం ఆ గంజాయిని మహారాష్ట్రలోని కిన్వట్‌కు తరలించి, మధ్యవర్తులైన కిషన్ మోతీరాం దాలే, ఇంద్రజిత్ టాగ్రెల ద్వారా నిజామాబాద్‌కు సరఫరా చేస్తుంటారు. గత నెలలో నిజామాబాద్‌కు వచ్చిన వారు కామారెడ్డి జిల్లా గాంధారి మండలం చద్మల్‌కు చెందిన వెంకట్‌రామ్‌కు గంజాయి విక్రయించారు. ఆ గంజాయిని వెంకట్రామ్ జిల్లా కేంద్రంలో ప్యాకెట్ల రూపంలో విక్రయిస్తూ వస్తున్నాడు. గురువారం ఉదయం 7.30 కంఠేశ్వర్ బైపాస్ రోడ్డులో నలుగురు వ్యక్తులు గంజాయితో బస్సు దిగారు. అప్పటికే సమాచారం అందుకున్న ఎక్సైజ్ శాఖ నిజామాబాద్ ఎస్‌హెచ్‌వో స్వప్న తన సిబ్బందితో మఫ్టీలో కాపుకాశారు. బస్సు దిగగానే అనుమానాస్పదంగా కనిపించడంతో వారి బ్యాగులను తనిఖీ చేశారు. అందులో 13కిలోల ఎండు గంజాయి లభించింది. దీని విలువ రూ.6లక్షల వరకు ఉంటుందని ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ మల్లారెడ్డి విలేకరులకు వెల్లడించారు. గంజాయి కొనుగోలు చేస్తున్న వెంకట్‌తోపాటు మహారాష్ట్రకు చెందిన కిషన్ తీరాందాలే, ఇంద్రజిత్ టాగ్రె, పూజాపవార్, దుర్పాదబాయి జాదవ్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితులకు చెందిన సెల్‌ఫోన్లు సీజ్ చేశామన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



**ఉట్నూర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

గిరిజన సంక్షమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గిరిజన సంక్షమ ఆశ్రమ పాఠశాలలు, సంక్షమ వసతి గృహాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షమ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సవ్యసాచిఘోష్ సూచించారు. గురువారం హైదరాబాద్ గిరిజన సంక్షమ కమిషనర్ కార్యాలయం నుంచి అదనపు కార్యదర్శి సర్వే శ్వర్రెడ్డి, టీసీ ఆర్టీఎన్టీ సంచాలకులు సమజ్వాలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఉట్నూర్ ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు, కాస్మొటిక్ చార్జీలు పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షమ శాఖ ఇనిస్టిట్యూట్లకు వివిధ రకాల మరమ్మతు పనుల కోసం రూ.79.61కోట్లు విడుదలయ్యాయని పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులు సరి చేసుకోకుంటే ప్రధానోపాధ్యాయులు, సంక్షమాధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల 16, 17లో న్యూఢిల్లీ నుంచి గిరిజన సంక్షమ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ కాన్ఫరెన్స్ వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతీ ఐటీడీఏ నుంచి వివిధ వృత్తులు చేసుకునే 25 మంది గిరిజనులను ఎంపిక చేసి పంపించాలని సూచించారు. ఆర్ఓఎస్ఆర్ పట్టాలున్న గిరిజన రైతుల ఆధార్ జనరేషన్ కాక రైతు భరోసా, ఇతర పంట రుణాలు రావడం లేదని, ఐటీడీఏల వారీగా త్వరగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఐటీడీఏ పీవో మాట్లాడుతూ.. గిరిజన సంక్షమశాఖ పాఠశాలల విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. పోస్ట్ మెట్రిక్, ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు అందరికీ అందేలా చూస్తామని పేర్కొన్నారు. జీపీఎస్ పాఠశాల కోసం, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడానికి ప్రతిపాదనలు తయారు చేసి పనులు ప్రారంభించి ఫిబ్రవరి 15వరకు పూర్తి చేస్తామని తెలిపారు. పోడు పట్టా కలిగిన రైతులకు సంబంధించిన సమస్యలు పరిష్కరించి వారికి రైతు భరోసా, బ్యాంక్ ద్వారా ఇతర రుణాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

### ఆపదలో ఉన్న వారికి
## అండగా సీఎం సహాయనిధి

**నిర్మల్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**



ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆదుకుంటామని రాష్ట్ర మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రానికి చెందిన శ్రీజ అడుముల్లకు రూ.1,75,000ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన అందించారు. బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని ఈ సందర్భంగా అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ధర్మాజీ రాజేందర్ మాజీ ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్, లక్కాకుల నరహరి మాజీ కౌన్సిలర్, పోషెట్టి , అనుముల సంతో ష్, అదుముల్ల నరేందర్, శ్రీధర్ మాజీ వైస్ చైర్మన్,శ్రీకాంత్ యాదవ్ మాజీ వైస్ చైర్మన్ కార్యకర్తలు పాల్గొన్నారు.



### హమాలి కార్మికులకు వెల్ఫేర్
## బోర్డు ఏర్పాటు చేయాలి

**మందమర్రి, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గోమాస ప్రకాష్ తెలిపారు. గురువారం మందమర్రి మండలంలోని ఆదిల్ పేటలో జరిగిన హమాలీ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పనిస్థలాలో ప్రమాదాల బారిన పడ్డ హమాలీలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, బీమా సౌకర్యం కల్పించాలన్నారు.

## కళాశాలను సందర్శించిన ప్రొఫెసర్లు

**సారంగాపూర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

సారంగాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను గురువారం నిర్మల్ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ మ్యాథమిటిక్, కెమిస్ట్రీ, ఎకానమిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు రమేష్ రెడ్డి, అర్చన, శ్రీహరి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్లు విద్యార్థులతో మాట్లాడారు. నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైబ్రరీ, ప్రయోగశాలలు ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్, టాస్క్, ఇంగ్లిష్ లాంగ్వేజ్, ట్యాబ్, జిమ్, స్కాలర్షిప్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కలిస్తుందని, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ శంకర్, అన్నపూర్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## చైనా మాంజాపై అవగాహన సదస్సు

**దిలావర్‌పూర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

చైనా మంజాను విద్యార్థులు వినియోగించవద్దని అటవీ శాఖ అధికారి ఫారూఖ్ అలీఖాన్ సూచించారు. గురువారం దిలావర్పూర్‌లోని మండల పరిషత్ పాఠశాలలో ఆటవీ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు చైనా మాంజాను వినియోగంచడం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు. కార్యక్రమంలో అటవీ శాఖ సెక్షన్ అధికారి మీనా, బీట్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర గంజాయి ముఠా గుట్టురట్టు

- ఇంద్రవెల్లిలో గంజాయి ముఠా గుట్టురట్టు
- ఆరుగురు అంతరాష్ట్ర ముఠా సభ్యుల అరెస్ట్
- 5 కేజీల గంజాయి, మూడు ద్విచక్ర వాహనాలు, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం
- ఏడుగురిపై ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ కేసు నమోదు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టును ఆదిలాబాద్ జిల్లా పోలీసులు రట్టు చేశారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు పోలీసులు నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఇంద్రవెల్లి మండలంలోని స్మశానవాటిక సమీపంలో ఈనెల 7వ తేదీన మూడు ద్విచక్ర వాహనాలపై గంజాయి తరలిస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మొత్తం 5.231 కిలోల డ్రై గంజాయిను స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఏ.ఆర్.హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.

**ఆరుగురు ముఠా సభ్యుల అరెస్ట్..**

గంజాయి విలువ రూ.1,30,000 లుగా ఉంటుందన్నారు. బస్సి సంతోష్, సయ్యద్ సాబీర్ (26) జవాడే శంకర్ (28), షేక్ కాజా (54)లను అరెస్టు చేయగా... ఆత్రం బాదిరావు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. పోలీసుల తనిఖీల నుంచి తప్పించుకునేందుకు ద్విచక్ర వాహనాలపై చిన్న పరిమాణాల్లో గంజాయి తరలించే పద్ధతిని ముఠా అనుసరించిందని, ఇంద్రవెల్లి పోలీసులు గత కొద్ది రోజులుగా అనుమానాస్పద కదలికలపై నిఘా పెంచి, ఖచ్చితమైన సమాచారం సేకరించి సరైన సమయంలో దాడి చేసి నిందితులను పట్టుకున్నారని వివరించారు. గంజాయి మూలాలు, డబ్బు లావాదేవీలు, సరఫరా నెట్‌వర్క్‌పై లోతైన దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్, ఉట్నూర్ సీఐ ఎం.ప్రసాద్, ఎస్ఐ సాయన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# దేశ పురోగతిలో మహిళల పాత్ర కీలకం

**కుభీర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

దేశ పురోగతిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని సామాజిక సేవకురాలు అనురాధ అన్నారు. గురువారం నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రం లోని సంస్వతి శిశు మందిర్ ఆవరణలో నారీ సప్త శక్తి సంఘం కార్యక్రమంలో నిర్వహించిన మహిళా సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. మహిళలు విద్య, ఆరోగ్యం, ఆర్థిక, రాజకీయ, కుటుంబ, రక్షణ వంటి అన్ని రంగాల్లో భాగస్వాములుగా ఉంటూ కుటుంబం నుండి ప్రభుత్వం వరకు సానుకూల మార్పులకు మహిళలు ఎంతగానో దోహదపడు తున్నారని అన్నారు. దేశం సంపూర్ణంగా పురోగమిం చాలంటే మహిళా సాధికారత తప్పనిసరని అన్నారు. రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగడం, స్థానిక సంస్థలు, పార్లమెంటులో వారి సంఖ్య పెరగడం ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. సంఘ సంస్కరణల ద్వారా సామాజిక దురాచారాలను నిర్మూలించి, సమాజంలో సమాన హక్కుల కోసం పోరాడే చైతన్యానికి మహిళలు నాయకత్వం వహించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ తెలుగు పండిత్ వాణి, రెడ్డి శెట్టి సునీత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉద్యమ నేత పీరాజీ, లక్ష్మణ్, శ్రీనివాస్, దత్తాత్రి, హనుమాన్లు పాల్గొన్నారు.

# 9వ తేదీ నుండి 5వ బ్యాచ్ శిక్షణ కోసం దరఖాస్తుల స్వీకరణ

**మంచిర్యాల, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో 9వ తేదీ నుండి 5వ బ్యాచ్ శిక్షణ కొరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని టాస్క్ రీజనల్ సెంటర్ మేనేజర్ పి.రాకేష్ తెలిపారు. 30 రోజుల పాటు ఉపాధి నైపుణ్యాల మెరుగుదల, పరిశ్రమల సంబంధిత నైపుణ్యత, ఉపాధి అవకాశాల కల్పన అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణలో జావా, పైతాన్, ఆప్టిట్యూడ్ రీజనింగ్, ఇంటర్వ్యూ స్కిల్స్, బూట్ స్ట్రాప్, వెబ్ డెవలప్మెంట్ అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు 18-33 సంవత్సరాల మధ్య వయసు కలిగి, ఏదేని డిగ్రీ పూర్తి చేసి ఉండాలని తెలిపారు. 17వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు 7989733351 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

# గొల్లగాట్ గ్రామంలో దుప్పట్ల పంపిణీ




**భీంపూర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం భీంపూర్ మండలంలోని గొల్లగాట్ గ్రామంలో గురువారం చలి దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్యామల దేవి, అసిస్టెంట్ కలెక్టర్ సలోని చాబ్రా ముఖ్య అతిథులుగా హాజరై దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పేదలు, వృద్ధులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతోందని తెలిపారు. అవసరమైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా అధికార యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈడీ ఎస్సీ కార్పొరేషన్ మనోహర్ రావు, ఎంపీడీవో, తహసీల్దార్‌తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై
# అవగాహన పెంచుకోవాలి
### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య

**మంచిర్యాల, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖ శిక్షణ సంస్థ డా.ఎంసీఆర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ (ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి.) "రైట్ టు ఇన్ఫర్మేషన్ చట్టం ‌ఉ 2005 (ఆర్.టి. ఐ. చట్టం)"పై జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు నిర్వహించిన 2 రోజుల శిక్షణ కార్యక్రమానికి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ ద్వారా ఉద్యోగులకు సమాచార హక్కు (ఆర్.టి.ఐ.) చట్టం ముఖ్య ఉద్దేశాలు, చట్టంలోని ప్రధాన నిబంధనలు, మినహాయింపులు, అప్పీలు విధానం, ప్రజా సమాచార అధికారి (పి.ఐ.ఓ), సహాయ ప్రజా సమాచార అధికారి (ఎ.పి.ఐ.ఓ.), ఫస్ట్ అప్పీలెట్ అథరిటీ (ఎఫ్.ఎ.ఎ)ల బాధ్యతలు వంటి అంశాలపై వివరించారు. సమాచార హక్కు చట్టం ఆవిర్భావం, లక్ష్యాలు, పౌరుల హక్కులు, అభ్యర్థన దాఖలు విధానం, రుసుములు, కాలపరిమితులు, సమాచార మినహాయింపులు, వ్యక్తిగత గోప్యత – ప్రజాహిత అంశాలు, ఫస్ట్ అప్పీల్, సెకండ్ అప్పీల్ ప్రక్రియ, ఉత్తమ అమలు పద్ధతులు గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శక, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో సమాచార హక్కు చట్టం కీలక సాధనం కావడంతో, ఈ శిక్షణ ద్వారా సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలుకు అవసరమైన అవగాహన, నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్యాలయంలో ఆర్.టి.ఐ. రిజిస్టర్ పకడ్బందీగా నిర్వహించాలని, తద్వారా సంబంధిత నివేదికలు తయారు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ (శిక్షకుడు) కిషన్, ఎంసిఆర్.హెచ్.ఆర్.డి., ఉద్యోగులు, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**నిర్మల్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరపు బోర్డు పరీక్షల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మొత్తం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో కలుపుకొని 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల్లో 6652 మంది ప్రథమ సంవత్సర, 6473 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొత్తం కలిపి 13125 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు వివరించారు. ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రిని నిర్దేశిత ప్రదేశాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వైద్య సిబ్బంది, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యం అయ్యే అధికారులందరికీ శిక్షణను ఇవ్వాలని తెలిపారు. ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహిం చాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, డిఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సినీ చరిత్రలోనే అతి పెద్ద రీఫండ్



సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రావాల్సిన విజయ్ చివరి చిత్రం 'జన నాయగన్' వాయిదా పడిన సంగతి తెలిసిందే. సెన్సార్ సమస్యల కారణంగా ప్రస్తుతానికి సినిమా విడుదల వాయిదా వేస్తున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ తెలిపింది. జనవరి 9న మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని చిత్ర బృందం ప్రకటించడమే కాదు, ఓవర్సీస్ సహా, పలు ప్రాంతాల్లో టికెట్ బుకింగ్స్‌కు అనుమతి కూడా ఇచ్చింది. ఇప్పుడు సినిమా వాయిదా పడటంతో టికెట్ డబ్బులను వెనక్కి తిరిగి ఇచ్చే ప్రక్రియ మొదలైంది. సినిమా విడుదలకు మార్గం సుగమం అవుతుందని అభిమానులు భావించారు.
బుధవారం వరకూ బుక్ మై షో వేదిక 4.50 లక్షల టికెట్స్ అడ్వాన్స్ బుకింగ్స్ రూపంలో అమ్ముడయ్యాయి. ఇప్పుడు ఆ టికెట్స్‌కు సంబంధించిన మొత్తాన్ని బుక్ మై షో వెనక్కి ఇచ్చే ప్రక్రియ మొదలు పెట్టింది. బుక్ మై షో చరిత్రలోనే ఇదే అత్యధిక రిఫండ్ అని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇండియన్ సినీ చరిత్రలో ఈ స్థాయిలో టికెట్స్ క్యాన్సిల్ అయి, తిరిగి చెల్లించడం ఎప్పుడూ లేదని అంటున్నారు.
మరోవైపు థియేటర్స్‌లో బుకింగ్ చేసుకున్న వాళ్లకు అక్కడే రిఫండ్ చేస్తున్నారు.

# అనిల్ రావిపూడికి డబుల్ ధమాకా




మెగాస్టార్ చిరంజీవి- విక్టరీ వెంకటేష్ కాంబినేషన్ లో అనిల్ రావిపూడి రూపొందించిన `మన శంకరవరప్రసాద్ గారు` సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని సాహు గారపాటి - సుష్మిత కొణిదెల నిర్మించారు. నయనతార, కేథరిన్ కథానాయికలు. వెంకీ ఈ చిత్రంలో 45 నిమిషాల నిడివి ఉన్న పాత్రలో నటించారు. ఇది అతిథి పాత్ర ఎంతమాత్రం కాదని దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు.బుధవారం సాయంత్రం హైదరాబాద్ లో జరిగిన ప్రీరిలీజ్ వేడుకలో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. వెంకీతో కలిసి పూర్తి స్థాయి సినిమాలో నటించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని బహిరంగ వేదికపై మెగా విక్టరీ అభిమానుల సమక్షంలో ప్రకటించారు.
అంతేకాదు.. ఈ మల్టీస్టారర్ కోసం కథ రాయాలనుకుంటే, ఆ అవకాశం అనీల్ రావిపూడికే దక్కాలని కూడా చిరు బహిరంగ వేదికపై అన్నారు.
మెగాబాస్ ఆఫర్ ఇవ్వగానే అనీల్ రావిపూడి హంబుల్ గా ఆయన వైపు తిరిగి చూస్తూ, `తప్పకుండా సర్` అనేసాడు.టాలీవుడ్ మూల స్థంబాలుగా ఉన్న మెగాస్టార్ చిరంజీవి- విక్టరీ వెంకటేష్ లతో అనీల్ రావిపూడి బ్యాక్ టు బ్యాక్ జాక్ పాట్ కొట్టేశాడు. మన శివశంకరవరప్రసాద్ గారు తర్వాత వెంటనే మరో భారీ మల్టీస్టారర్ తెరకెక్కించే అవకాశం అందుకున్నాడు. అయితే చిరుకి ఉన్న లైనప్ దృష్ట్యా ఈ సినిమా ప్రారంభమయ్యేందుకు కొంత సమయం పట్టొచ్చు. అయితే స్క్రిప్ట్ ప్రతిదీ డిసైడ్ చేస్తుంది. `మన శివశంకరప్రసాద్ గారు` సక్సెస్ కూడా దీనిని నిర్ణయించగలదు. అనీల్ రావిపూడి & రచయితల బృందం స్క్రిప్టును ఎంత వేగంగా రూపొందిస్తే, అంత వేగంగా మెటీరియలైజ్ అయ్యేందుకు కూడా ఛాన్స్ లేకపోలేదు.సంక్రాంతి బరిలో `మన శివశంకరవరప్రసాద్ గారు` గ్రాండ్ సక్సెస్ సాధిస్తుందని మెగాస్టార్ ఇప్పటికే కాన్ఫిడెంట్ గా ప్రకటించేసారు. ముఖ్యంగా అనీల్ రావిపూడి టేకింగ్ మేకింగ్ లో వేగంపైనా, పనిలో గ్రిప్ పైనా చిరు ప్రశంసలు కురిపించారు. పరిమిత బడ్జెట్ తో కేవలం 85 రోజులలోనే ఇద్దరు పెద్ద స్టార్లు నటించిన సినిమాని రూపొందించిన రావిపూడి మేకింగ్ స్టైల్ కి చిరు చాలా ఇంప్రెస్ అయిపోయానని తెలిపారు. అందుకే వేదికపై మెగా విక్టరీ అభిమానుల సమక్షంలో అనీల్ రావిపూడికి బంపరాఫర్ ని ప్రకటించారు. నిజానికి రావిపూడి బ్యాక్ టు బ్యాక్ జాక్ పాట్ కొట్టేసాడు. అతడు వేగంగా స్క్రిప్టును రూపొందించి ఆ ఇద్దరు స్టార్లను మెప్పించాల్సి ఉంటుంది. ఇప్పటికే విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా `ఎఫ్ 2` ఫ్రాంఛైజీని గ్రాండ్ సక్సెస్ చేయడమే గాక, వెంకీ కెరీర్ బెస్ట్ హిట్ చిత్రాన్ని అందించాడు అనీల్ రావిపూడి. అందుకే ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి శంకరవప్రసాద్ గారు విషయంలోను చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. థియేటర్లలో కామెడీ వినోదాన్ని మించి భావోద్వేగాలు రక్తి కట్టిస్తాయని అనీల్ రావిపూడి నమ్మకంగా చెబుతున్నాడు. అన్నిటికీ సమాధానం థియేటర్లలో దొరుకుతుంది.. మరో రెండు రోజుల్లోనే ప్రీమియర్లతో సందడి ప్రారంభమవుతోంది. ఈ సంక్రాంతి బరిలో ఐదు సినిమాలు పోటీ బరిలో ఉన్నాకానీ, శంకర వర ప్రసాద్ హవా సాగుతుందనే అంతా అంచనా వేస్తున్నారు.

# టాప్‌లో సారా అర్జున్..



'ధురంధర్'తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు నటి సారా అర్జున్ ఈ సినిమా రిలీజైన నాటి నుంచి ట్రెండింగ్‌లో ఉన్న ఆమె తాజాగా అరుదైన ఘనతను సాధించారు. ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ తాజాగా ఈ వారంలో ఎక్కువ ప్రజాదరణ పొందిన ఇండియన్ సెలబ్రిటీల జాబితాను విడుదల చేసింది. ఈ లిస్ట్‌లో సారా అర్జున్ అగ్ర హీరోలను బీట్ చేసి టాప్ వన్‌లో నిలిచారు. ఒకవైపు బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం రికార్డులు సృష్టిస్తూ.. చరిత్రను తిరగరాస్తుండడంతో సారా అర్జున్‌కు ప్రేక్షకుల్లో విపరీతమైన ఆదరణ సొంతమవుతోంది. దీంతో అగ్ర తారలు ప్రభాస్, విజయ్‌లను వెనక్కినెట్టి ఆమె నంబర్ వన్ స్థానానికి చేరారు. ఈ లిస్ట్‌లో కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ 8లో ఉండగా.. ప్రభాస్ 19లో ఉన్నారు. అగస్త్య నంద 12లో, భాగ్యశ్రీ బోర్సే 15వ స్థానంలో నిలిచారు.'ధురంధర్'లో రణ్‌వీర్‌కు జోడీగా యాలినా జమాలిగా ఆమె ఆకట్టుకున్నారు. బాల నటిగా గుర్తింపు సొంతం చేసుకున్న ఆమె.. ఈ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఈ చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నటుడు రాకేశ్ బేడీ (Rakesh Bedi) ఆమెను ముద్దుపెట్టుకోవడం కూడా తీవ్ర చర్చనీయాంశమైంది. తండ్రి తన కుమార్తెను ముద్దు పెట్టుకున్నట్లు సారాను ఆప్యాయంగా పలకరించానని ఆయన తర్వాత స్పష్టతనిచ్చిన విషయం తెలిసిందే.

# 'ధురంధర్' వసూళ్ల రికార్డ్



"మీరందరూ మీ బాణాసంచాతో ఆడుకోవడం ముగించినట్లయితే.. ఇక నేను టపాసుల మోత మొదలు పెడతా" అంటూ థియేటర్లలో అదరగొడుతోంది 'ధురంధర్' చిత్రం. రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో ఆదిత్య ధర్ తెరకెక్కించిన చిత్రమిది. ఇటీవలే విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ బాక్సాఫీస్ వద్ద వసూళ్లతో రికార్డులు సృష్టిస్తోన్న ఈ సినిమా ఇప్పుడు మరో మైలు రాయిని అందుకుంది. ఒకే భాషలో మాత్రమే విడుదలై దేశవ్యాప్తంగా అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాగా నిలిచింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ జియో స్టూడియోస్ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. "చరిత్ర తిరగరాయబడింది. మంగళవారం నాటికి రూ.831.40(నెట్) కోట్లకు చేరాయి వసూళ్లు. ఇవి భారతీయ సినిమాలో ఎప్పటికీ గుర్తుండిపోయే క్షణాలు. అత్యధిక వసూళ్లు సాధించిన సింగిల్ లాంగ్వేజ్ చిత్రంగా 'ధురంధర్' చరిత్ర సృష్టించింది. దర్శకుడు ఆదిత్యధర్‌తో పాటు చిత్రంలో భాగమైన వారందరికీ అభినందనలు. రానున్న ఎన్నో ఈ సినిమాలకు 'ధురంధర్' స్ఫూర్తినిస్తుంద"ని ఆ పోస్ట్‌లో పేర్కొంది.

# 'ఫరియా అబ్దుల్లా' క్యామియో..!



నటి ఫరియా అబ్దుల్లా తెలుగు ప్రేక్షకులకు 'జాతిరత్నాలు' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ సినిమాలో ఆమె చేసిన పాత్రకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా ఆమె టైమింగ్, కామెడీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. ఆ సినిమా తర్వాత ఫరియాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.అయితే 'జాతిరత్నాలు' తర్వాత ఫరియాకు వచ్చిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయాయి. అలరి నరేష్‌తో కలిసి నటించిన సినిమాలు సహా కొన్ని ప్రాజెక్టులు ఆమె కెరీర్‌కు పెద్దగా ఉపయోగపడలేదు. అయినా కూడా ఫరియా తన నటనపై నమ్మకంతో అవకాశాలను వెతుక్కుంటూ ముందుకు సాగుతోంది. ఇప్పుడు రాబోయే సంక్రాంతి సీజన్‌లో ఫరియా మరోసారి ప్రేక్షకులను నవ్వించడానికి సిద్ధమవుతోంది. ఈసారి ఆమె ఒక పూర్తి పాత్రలో కాకుండా, ఒక ఫన్ కామియోతో కనిపించనుంది. సంక్రాంతికి విడుదలయ్యే ఒక సినిమాలో ఆమె కొద్దిసేపు మాత్రమే కనిపిస్తుందని సమాచారం. కానీ ఆ చిన్న పాత్ర కూడా సినిమాకు మంచి హైలైట్ అవుతుందని టాక్ వినిపిస్తోంది.ఈ సినిమా మొత్తం నవ్వులు పూయించేలా తెరకెక్కించారట. ఎంటర్టైనర్ కావడంతో, ఫరియా ఎంట్రీ ప్రేక్షకులకు మంచి సరదా అందించనుందని చిత్ర వర్గాలు భావిస్తున్నాయి. థియేటర్లలో ఆమె కనిపించే సన్నివేశాలు నవ్వులు తెప్పిస్తాయని అంచనా వేస్తున్నారు. చిన్నపాత్రైనా, ప్రేక్షకులను నవ్విస్తుందని మూవీ టీమ్ చెబుతోంది. ఇక, ఫరియా కెరీర్ విషయానికి వస్తే, 'ఆ ఒక్కటీ అడక్కు', 'గుర్రం పాపిరెడ్డి' వంటి సినిమాలు ఆమెకు ఆశించిన గుర్తింపును ఇవ్వలేకపోయాయి. అయితే ఈ రెండు సినిమాల మధ్య వచ్చిన 'మత్తు వదలరా 2' మాత్రం ఆమెకు మంచి పేరు తీసుకొచ్చింది. ఆ సినిమాలో ఆమె నటనకు మళ్లీ ప్రశంసలు వచ్చాయి. దీంతో ఫరియాపై ఇండస్ట్రీలో మరోసారి దృష్టి పడింది. ఇప్పుడు ఈ సంక్రాంతి కామియో కూడా సక్సెస్ అయితే, ఫరియా కెరీర్‌కు ఇది మంచి మలుపు కావచ్చు. ప్రేక్షకులను మరోసారి ఆకట్టుకోగలిగితే, ఆమెకు కొత్త అవకాశాలు రావడం ఖాయం అని విశ్లేషకులు అంటున్నారు. ముఖ్యంగా కామెడీ పాత్రల్లో ఆమెకు మంచి డిమాండ్ ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ఈ సంక్రాంతికి విడుదలవుతున్న సినిమాల్లో ది రాజాసాబ్, మన శంకర వర ప్రసాద్ గారు, అనగనగా ఒక రాజు, భారత మహాసయులకు విజ్ఞప్తి, నారి నారి నడుమ మురారి వంటి సినిమాలు ఉన్నాయి. ఈ సినిమాల మధ్య ఫరియా కామియో ఉన్న సినిమా ఏదో అని ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. మొత్తానికి, ఫరియా అబ్దుల్లా ఈ సంక్రాంతికి చిన్న పాత్రతో అయినా పెద్ద ఇంపాక్ట్ ఇవ్వాలని చూస్తోంది. ఆమె ఈ ప్రయత్నం ఎంతవరకు ఫలిస్తుందో చూడాలి.



## ప్రారంభానికి
# సదర్మాట్ సిద్ధం

మండలంలోని పొన్కల్ గ్రామ సమీపంలోని గోదావరి నదిపై నిర్మించిన సదర్మాట్ మినీ బ్యారేజ్ చివరి దశ పనులు చకచకా జరుగుతున్నాయి. 1.5 నీటి సామర్థ్యం గల ఈ బ్యారేజ్‌తో దిగువ భాగంలోని రైతులకు లబ్ధి జరగనున్నది. ఎగువ భాగంలోని రైతులకు ఎలాంటి లాభం లేకున్నా 1170 ఎకరాల వరకు భూమిని త్యాగం చేశారు. భూములు కోల్పోయిన రైతులకు 120 కోట్లు నష్టపరిహారం చెల్లించారు. కడెం, ఖానాపూర్ మండలాలతో పాటు జగిత్యాల జిల్లాకు సుమారు 18 వేల ఎకరాల వరకు సాగునీరు అందించడంతో భూములన్నీ సస్యశ్యామలం కానున్నాయి. 120 కోట్ల వరకు భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించారు. బ్యారేజీ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. కేవలం విద్యుత్‌కు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వయంగా పనులను పర్యవేక్షిస్తూ సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ఇందులో భాగంగానే గురువారం ప్రజెక్టును సందర్శించి పనుల పురోగతిపై ఆరా తీశారు.

■ ప్రభాతసమాచారం, ప్రత్యేక ప్రతినిధి

- 676.50కోట్లతో బ్యారేజీ పనులు
- సీఎం చేతుల మీదుగా ప్రారంభం..
- 1.5టీఎంసీల నిల్వ సామర్థ్యంతో 18వేల ఎకరాలకు జలకళ
- యాసంగికి సాగు నీరందే అవకాశం
- తుదిదశకు చేరుకున్న విద్యుత్ పనులు
- కలెక్టర్ పర్యవేక్షణలో హెలిప్యాడ్, సభా ప్రాంగణ ఏర్పాట్లు

మండలంలోని పొన్కల్ గ్రామ సమీపంలోని గోదావరి నదిపై నిర్మించిన సదర్మాట్ మినీ బ్యారేజ్ చివరి దశ పనులు చకచకా జరుగుతున్నాయి. 1.5 నీటి సామర్థ్యం గల ఈ బ్యారేజ్‌తో దిగువ భాగంలోని రైతులకు లబ్ధి జరగనున్నది. ఎగువ భాగంలోని రైతులకు ఎలాంటి లాభం లేకున్నా 1170 ఎకరాల వరకు భూమిని త్యాగం చేశారు. భూములు కోల్పోయిన రైతులకు 120 కోట్లు నష్టపరిహారం చెల్లించారు. కడెం, ఖానాపూర్ మండలాలతో పాటు జగిత్యాల జిల్లాకు సుమారు 18 వేల ఎకరాల వరకు సాగునీరు అందించడంతో భూములన్ని సస్యశ్యామలం కానున్నాయి. 120 కోట్ల వరకు భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించారు. బ్యారేజీ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. కేవలం విద్యుత్‌కు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి భూమి పూజ చేసిన సమయంలో పొన్కల్ గ్రామ రైతులు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తే కొంత మేరకైనా లబ్ధి చేకూరుతుందని అప్పటి మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా తప్పనిసరిగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అది ఇప్పటికీ నెరవేరక పోవడంతో రైతులు నిరాశతో ఉన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని అలాగే సదర్ మట్ బ్యారేజ్ ను నాగదేవత పేరుగా మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. బ్యారేజ్ ను ప్రారంభించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఈ నెలలో వస్తున్న సందర్భంగా రోడ్డు వెడల్పు పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి దిగే హెలిప్యాడ్ ప్రాంతాన్ని ,సభా ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారు. గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బ్యారేజ్ ను సందర్శించి పనులను వేగంగా చేయాలని అధికారులకు సూచించారు. ఏర్పాట్లను నీటిపారుదల శాఖ, ఆర్అండ్‌బి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షస్తున్నారు.



# పుర పోరు..కసరత్తు జోరు

**ఆసిఫాబాద్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

మున్సిపాలిటీ ఎన్నికలపై ప్రధాన రాజకీయ పార్టీలు కసరత్తు ముమ్మరం చేశాయి. చైర్మన్ పదవులను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నాయి. ఇటీవల జిల్లాలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఆయా పార్టీలు బలపరిచిన అభ్యర్థులు విజ యం సాధించిన నేపథ్యంలో మున్సిపాలిటీల్లోనూ గెలుపేలక్ష్యంగా వ్యూహరచన చేస్తున్నాయి. గతంతో పోలిస్తే మెరుగైన పంచాయతీ స్థానాలను సాధించడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలలో జోష్ పెంచింది. ఈ క్రమంలో ఆయా పార్టీలు పోటాపోటీగా పోరు కు సన్నహాలకు శ్రీకారం చుట్టాయి. పురపాలిక ఎన్నిక ల్లో పాగా వేసేలా వ్యూహాలు పన్నుతున్నాయి.

**జిల్లాలో రెండు మున్సిపాలిటీలు..**

ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు కసరత్తులు ప్రారంభించడంతో జిల్లాలో ఉన్న రెం డు మున్సిపాలిటీలలో రాజకీయ వేడి మొదలైంది. ఆసిఫాబాద్ మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా ఎన్నికలు జరుగునున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున్న ఆశవహులు ఎన్నికల బరిలో నిలువనున్నట్లు తెలుస్తోంది. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో కూడ ఎన్నికల కోసం అన్ని పార్టీలు సన్నద్ధం అవుతున్నారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డులు ఉన్నాయి. వీటి పరిధిలో 13,905 మంది ఓటర్లు ఉన్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో 30 వార్డులు ఉండగా 51,205 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలలో వార్డుల ఓటరు జాబితా సవరణ కోసం అభ్యంత రాలను అధికా రులు స్వీకరిస్తున్నారు. ఈనెల 10న ఓటరు తుది జాబితా విడుదల చేయనున్నట్లు చెబుతున్నారు.

**రిజర్వేషన్లపై ఉత్కంఠ..**

మొట్టమొదటి సారిగా ఆసిఫాబాద్ మున్సిపాలి టీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది. వీటితో పాటు వార్డు కౌన్సిలర్ల రిజర్వేషన్ల కేటాయింపు ఏ విధంగా ఉంటుందని సర్వత్ర చర్చ జరుగుతుంది. పోటిలో ఉండాలని బావిస్తున్న ఆశవహులు ఇప్పటి నుంచే లెక్కలు వేసుకుంటున్నారు. కాగజ్‌నగర్ మున్సిపా లిటీలోను రిజర్వేషన్లపై ఉత్కంఠ నెలకొంది. ఈ సారి రిజర్వేషన్లు ఎవరికి అనుకులిస్తాయోనని చర్చించుకుంటున్నారు. వార్డుల్లో రిజర్వేషన్ల కేటా యింపుపై ఉత్కంఠ నెలకొంది. కాగా మున్సిపాలిటీ ఎన్నికలపై ప్రధా న రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలతో పాటు ఇతర పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాయి. జిల్లాలో రెండు మున్సిపాలిటీలు ఉండగా ఆయా మున్సిపాలిటీలను కైవసం చేసుకు నేందుకు ప్రధాన పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. పంచాయతీ ఎన్నికల్లో సాధించిన విజయంతో మున్సిపాలిటీ పోరులో కూడ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డులు, కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో 30 వార్డులు ఉండగా ఆయా వార్డులకు కౌన్సిలర్లుగా ఎవరిని బరిలో దించాలని ప్రధాన పార్టీలు ఇప్పటి నుంచే వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిల ర్లుగా పోటీ చేసేందుకు ఆశవహులు ఆదినాయకుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. తమకే అవకాశం కల్పించాలంటూ నాయకుల వద్దకు క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది.రాజకీయ సందడి నెలకొంది.

# సన్న బియ్యం పక్కదారి

**దండేపల్లి, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

దండేపల్లి మండలంలోని రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని సైతం అక్రమార్కులు వదలడం లేదు. ధనార్జనే ధ్యేయంగా ఎప్పటిలాగే దందా కొనసాగిస్తున్నారు. నెల్కివెంకటాపూర్, నంబాల కేంద్రంగా రేషన్ దందా జోరుగా సాగుతున్నట్లు తెలుస్తున్నది. దండేపల్లి మండలంలో రేషన్ బియ్యం అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. నెల్కివెంకటాపూర్, నంబాల, వెల్గనూర్ కేంద్రాలతో పాటు మరికొన్ని గ్రామాల్లో బియ్యం నిల్వ కేంద్రాలు పెట్టి ఆటోలు, మినీ వ్యాన్‌లు, బొలెరో వాహనాల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ వ్యాపారులు లక్షలు కూడబెడుతున్నారు. అక్రమ బియ్యం వ్యాపారంపై గతంలో స్థానికులు కొందరు అధికారులకు వినతిపత్రాలు అందించినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ బియ్యం దందాపై పోలీసు, రెవెన్యూ, పౌరసరఫరా అధికారులకు తెలిసినా చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేద, మధ్య తరగతి వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆహార భద్రత కార్డులు జారీ చేసి వారికి ఆసరాగా ఉండేందుకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నది. తొలుత రూ.2 కిలో బియ్యం పంపిణీ చేసిన ప్రభుత్వం, ఆ తర్వాత కరోనా కష్టకాలం నుంచి రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు పూర్తి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నది. సివిల్ సప్లయ్ శాఖలో ఎన్ని సంస్కరణలు తెచ్చినా పీడీఎస్ దందా యథేచ్ఛగా కొనసాగుతున్నది. పీడీఎస్ బియ్యం అక్రమ దందాను అరికట్టడానికి రేషన్ దుకాణాల్లో ఈ పాస్, బయోమెట్రిక్ విధానం అమల్లోకి వచ్చినా దందా ఆగడం లేదు. దందాను అరికట్టాల్సిన సంబంధిత అధికారులు మొక్కుబడిగా దాడులు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.




## రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

**భీమిని, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

రైతు భరోసా డబ్బులు ప్రభుత్వం వెంటనే విడుదల చేసి, రైతుల ఖాతాల్లో జమ చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు. గురువారం భీమిని మండలం వడాల గ్రామంలో ఏఐకెఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. యాసంగి సీజన్ మొదలై 10 రోజులు గడుస్తున్న ప్రభుత్వము రైతు భరోసా డబ్బులు విడుదల చేయకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు.

## మందులతోనే క్షయవ్యాధి నివారణ

**జైనథ్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

క్షయ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధిని పూర్తిగా నివారించుకోవచ్చని జిల్లా టీబీ నివారణ సంస్థ రేడియోగ్రాఫర్ దయానంద్ సూచించారు. గురువారం భోరజ్‌లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి తెమడతో కూడిన దగ్గు, ఆకలి మందగించడం, జ్వరం రావడం, బలహీనత వంటి లక్షణాలు కనబడితే వైద్యులను సంప్రదించాలని సూచించారు. 40 మందికి తెమడ పరీక్ష, 63 మందికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో గిమ్మ పీహెచ్‌సీ వైద్యురాలు సుదల, ల్యాబ్ టెక్నీషియన్ అరుణ్, సూపరింటెండెంట్ రాంరెడ్డి, ఏఎన్‌ఎం పద్మ, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య

**నిర్మల్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అధ్యాపకులు గంగాధర్, డాక్టర్ రజిత అన్నారు. గురువారం నిర్మల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన పలువురు అదాధ్యాపకులు ప్రభుత్వ బాలుర, బాలికల నిర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే అడ్మిషన్ పొందాలని ప్రచారం నిర్వహించారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అధునాతనమైన ల్యాబ్‌లు ఉన్నాయని విద్యార్థులు అధ్యాపకుల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆఫ్రీన్ సుల్తానా, ఖానం పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారంలో ఆలస్యం

**దస్తురాబాద్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తుందని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజేశ్ నాయక్ ఆరోపించారు. దస్తురాబాద్‌లో ముఖ్య కార్యావర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై రాజీలేని పోరాటాన్ని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం శాఖ చేస్తుందని అన్నారు. పీఆర్‌సీ, ఏరియల్స్, రిటైర్డ్ ఉపాధ్యాయుల నిధులు విడుదల చేయడం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల శాఖ బాధ్యులు వెంకట్రాజం, చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**మంచిర్యాల, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రంలో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్యతో కలిసి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి వార్షిక పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026 మార్చ్ నెలలో 10వ తరగతి వార్షిక పరీక్షకు సిద్ధమవుతున్న ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, 100 శాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ ఫలితాల సాధన దిశగా ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని, 100 శాతం ఫలితాల సాధనకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థులలో పురోగతికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆధునిక యాంత్రికరణ ద్వారా అన్ని రంగాలలో పని సులభతరం అవుతుందని, ఈ క్రమంలో విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించి అన్ని రంగాలలో రాణించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రతి సబ్జెక్టు పై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో పట్టు సాధించేలా






చదవడం, మాట్లాడటం, రాయడం తప్పనిసరిగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్ణీత గడువులో సిలబస్ పూర్తి చేయాలని, విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 96.4 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో పూర్తి స్థాయిలో సాధించేలా అంకితభావంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని హోటల్ కుందనలో మంచిర్యాల, నిర్మల్ జిల్లాలకు చెందిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాలల బాలికల సంక్షమ వసతి గృహాల వార్డెన్‌లకు నిర్వహించిన 2వ రోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారితో కలిసి హాజరయ్యారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికి భద్రత, భరోసా అందించాలని తెలిపారు. ప్రభుత్వం విద్య అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ క్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికల విద్యకు ప్రాముఖ్యత అందిస్తుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలలో అమలు చేయాలని తెలిపారు. జిల్లా విద్యాధికారి, ప్రత్యేక అధికారులు బాలికా విద్యపై ప్రదర్శించిన నాటికను అందరూ తిలకించారు. కార్యక్రమంలో ఏసిజిఈ మల్లేశం, సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు భరత్, సత్యనారాయణమూర్తి, నిర్మల్ జిల్లా సమన్వయకర్త నవీన జ్యోతి, సహాయ సమన్వయకర్త రమాదేవి, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, మాస్టర్ ట్రైనర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.




**మంచిర్యాల, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

పదో తరగతి ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులకు అందించే అల్పాహారంపై ఆంక్షలు విధించడం చర్చనీయాంశమైంది. తరగతులు జరిగినన్ని రోజులు కాకుండా పరిమిత రోజులకు కుదించడం, ఒక్కపూట అల్పాహారం నిధుల కేటాయింపుపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. గత ఏడాది అక్టోబర్ ఆరు నుంచి సాయంత్రం పూట ప్రత్యేక తరగతుల నిర్వహణ ప్రారంభమైంది. సంక్రాంతి తర్వాత రెండు పూటల తరగతులకు విద్యాశాఖ సన్నద్ధమవుతోంది. ఈనేపథ్యంలో ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థుల ఆకలి తీర్చేందుకు నిధులు మంజూరు చేస్తూ విద్యాశాఖ సం చాలకుడు నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 16నుంచి మార్చి 10వరకు వినియోగించాలని, 19పని దినాలకు ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.15చొప్పున వెచ్చించాలని పేర్కొన్నారు. నెలల తరబడి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండగా.. మొక్కుబడిగా 19రోజులకే అల్పాహారం పరిమితం చేయడంపై ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పదో తరగతి విద్యార్థులు మూడు నెలలుగా సాయంత్రం 4.15 గంటల నుంచి 5.15గంటల వరకు ప్రత్యేక తరగతులకు హాజరవుతున్నారు. ఇళ్లకు వెళ్లేసరికి ఆలస్యం అవుతుండడంతో ఆకలితో అలసట, నీరసించి చదువుపై దృష్టి సారించలేకపోతున్నారు. మార్చి 14న వార్షిక పరీక్షల నేపథ్యంలో ఉత్తీర్ణత శాతం పెంపునకు సంక్రాంతి తర్వాత నుంచి రెండు పూటల ప్రత్యేక తరగతుల నిర్వహణకు విద్యాశాఖ సన్నద్ధమవుతోంది. ఉదయం 8.15గం టల నుంచి 9.15 గంటల వరకు తరగతుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధమైంది. ఈ నేపథ్యంలో పీఎం శ్రీ పాఠశాలలు మినహాయిస్తే 91 పాఠశాలల్లోని విద్యార్థులకు సంబంధించి 2,885 మంది రూ.8.16 లక్షలు మంజూరయ్యాయి. కేవలం 19రోజులకే పరిమితం చేయడంతోపాటు సాయంత్రం పూటకు అరకొరగా కేటాయించారు. గత ఏడాది ఫిబ్రవరి 1నుంచి మార్చి 20వరకు పాఠశాల లు నడిచే రోజుల్లో అల్పాహారం అందించారు. అప్పుడు 38రోజులు అల్పాహారం అందించగా ఈ ఏడాది సగానికి కుదించడం విమర్శలకు తావిస్తోంది. ఫిబ్రవరి 16నుంచి మార్చి 10వరకు నిధులు వినియోగించాలని ఉత్తర్వుల్లో పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గతంలో సీఎం బ్రేక్ఫాస్ట్ అందించేవారు. బడికి వచ్చేవారికి 45ని మిషాల ముందు అల్పాహారం వడ్డించేవారు. తర్వాత కాలంలో నిధులు మంజూరు కాకపోవడం, నిర్వాహకులు ముందుకు రాక బ్రేక్‌ఫాస్ట్ నిలిచిపోయింది. ఉదయం లేకపోగా.. సాయంత్రం పరిమితం చేయడంతో విద్యార్థులకు ఆకలి కష్టాలు తప్పేలా లేదు.

## ఉపసర్పంచ్‌గా ఎన్నికైన న్యాయవాదికి సన్మానం

**ఉట్నూర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

గంగాపూర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా ఏక గ్రీవంగా ఎన్నికైన న్యాయవాది కాకళ్ల భాస్కర్‌ను ఉట్నూర్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు బార్ అసోసియేషన్ హాలులో న్యాయవాదులు సన్మానించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రజలకు అన్ని విషయాల్లో న్యాయం జరిగేలా చూడాలని ఉప సర్పంచ్‌కు న్యాయవాదులు సూచించారు. న్యాయవాదులు జమీర్ ఖాన్, ప్రభాకర్, జగన్, వసంత్ రావు, అశోక్, విశాల్ జాదవ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.





## కేటీఆర్‌ను కలిసిన జిల్లా నాయకులు

**కాగజ్‌నగర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను గురువారం హైదరాబాద్‌లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జీ జాన్సన్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కోనేరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోనేరు వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న స్టార్ హెల్త్ అడ్వైజర్ రమేష్



**జన్నారం, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

స్టార్ హెల్త్ కంపెనీకి 2025 సంవత్సరంలో ఉత్తమ వ్యాపారం అందించినందుకు గాను స్టార్ హెల్త్ అడ్వైజర్ రమేష్ హైదరాబాద్ జోనల్ మేనేజర్ సురేష్. ఏరియా మేనేజర్ కుమార్ గోపు ఆదిలాబాద్ బ్రాంచ్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ చీఫ్ సేల్స్ మేనేజర్ రాజేష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

## వాసవీ క్లబ్ అధ్యక్షురాలిగా మంజుల

**మందమర్రి, జనవరి 8 (ప్రభాత సమాచారం)**


వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ వారు జిల్లా కేంద్రం మంచిర్యాల గురువారం జరిగిన కార్యక్రమంలో మందమర్రి వాసవి వనిత క్లబ్ నూతన అధ్యక్ష పదవిని ఎన్నుకోవడం జరిగింది. మందమర్రి పట్టణ వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలిగా మంజులని ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా ప్రధాన కార్యదర్శిగా గడ్డం మాలతి, కోశాధికారిగా శ్రీదేవిని ఎన్నుకున్నారు. వాసవి ఇంటర్నేషనల్‌క్లబ్ గవర్నర్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నా కొడుకు సినిమా హీరో అవుతాడనుకున్నా..!

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొడుకును తలచుకొని రోదించిన తండ్రి.. కన్నీరు పెట్టించిన ఘటన

**మంచిర్యాల, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

నా కొడుకు సినిమా హీరో అవుతాననంటే ఎంతో మురి సిపోయిన. కానీ, ఇలా మమ్ముల మధ్యలోనే వదిలేసి పోతాడని కలలో కూడా ఊహించ లేకపోయాం.' అంటూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తన కుమారుడిని తలచుకొని.. ఆ తండ్రి రోదించిన తీరు అక్కడున్న వారికి కంటతడి తెప్పించింది. రంగారెడ్డి జిల్లా మోకీలాలోని చేవెళ్ల-మీర్జగూడ వద్ద గురువారం తెల్లవారుజామున డివైడర్‌ను కారు ఢీకొట్టి.. చెట్టుకు తగలడంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురు విద్యార్థులు మృతి చెందగా, మరొకరికి తీవ్రగాయాలయ్యాయి (ముగ్గురు ఐసీఎఫ్ఎఐ యూనివర్సిటీ విద్యార్థులు కాగా, మరొకరు ఎంజీఐటీ విద్యార్థి). మృతుల్లో మంచిర్యాలకు చెందిన దేవుళ్ల సూర్యతేజ (20) అనే విద్యార్థి ఉన్నాడు. మోకీలాలో జరిగిన పుట్టిన రోజు వేడుకలకు హాజరై, హైదరాబాద్‌కు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సూర్యతేజ ప్రస్తుతం బీబీఏ డిగ్రీ చదువుతున్నాడు. కాగా, సూర్య తేజ మృతదేహాన్ని మంచిర్యాలలోని జన్మ భూమినగర్‌లోని ఇంటికి తీసుకొచ్చారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. సూర్యతేజ మృతి చెందిన విషయం తెలుసుకున్న అతడి తల్లితండ్రులు, కుటుంబసభ్యులు ఘటనా స్థలానికి చేరుకొని కన్నీరుమున్నీరుగా విలపించారు. సూర్యతేజ తండ్రి అరుణకుమార్ విలేకరులతో మాట్లాడుతూ తన కొడుకు నిత్యం జిమ్‌కు వెళ్లేవాడని, సినిమా హీరో అవుతానని చెప్పేవాడని, ఇలా కానరాని లోకాలకు వెళ్తాడని కలలో కూడా ఊహించలేకపోయామని ఆయన విలపించారు. తనకుమారుడితో నాలుగైదుసార్లు ఫోన్‌లో మాట్లాడానని,





'నువ్వు కిందపడినట్లు, తలకు దెబ్బ తగిలినట్లు ఓ పీడకల వచ్చింది. జాగ్రత్తగా ఉండు బిడ్డా.. అని తన కొడుకుకి చెప్పినట్లు అరుణ్ కుమార్ రోదిస్తూ వివరించాడు. కాగా, మృతుడి తల్లి మాధవి, సోదరి ప్రియాంక రోదిస్తున్న తీరు అక్కడున్న వారికి కంటతడి పెట్టించింది.



## హామీలను వెంటనే నెరవేర్చాలి

**వేమనపల్లి, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు జాత గురువారం వేమనపల్లి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మంలో జనవరి 18న బహిరంగ సభ జరగనున్నదని వెల్లడించారు. సభకు సీపీఐ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఆలయ కమిటీలపై విచారణ

**మంచిర్యాల, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్ల పుష్కర ఘాట్‌రోడ్‌లో ఇటీవల వెలసిన స్వయంభూ విజయదుర్గాదేవి విగ్రహానికి పెద్ద ఎత్తున పూజలు నిర్వహిస్తుండగా వివిధ ప్రాంతా ల నుంచి భారీగా భక్తులు వస్తున్నారు. కాగా, విజయదుర్గదేవి ఆలయం పేరిట ముల్కల్లలో రెండు కమిటీలు ఏర్పాటు కాగా ఇటీవల కలెక్టర్ కుమార్ దీపక్‌కు ఓ కమిటీ ఫిర్యాదు చేసింది. దీనిపై జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖా జిల్లా ఇంచార్జీ ఇన్స్పెక్టర్ రంగు రవికిషన్ గురువారం మంచిర్యాల విశ్వనాథలయ కమిటీ ఈవో ముక్తరవితో కలిసి కమిటీ సభ్యులను కలిసి విచారణ జరిపారు. దుర్గాదేవి ఆలయ నిర్వహణను ఒక కమిటీ చూసుకోవాలని, మరో కమిటీ దుర్గాదేవి ఆలయ నిర్మాణ బాధ్యతలు చూడాలన్నారు. నివేదికను దేవాదాయ, ధర్మాదాయశాఖ ఉన్నతాధికారులకు ఇస్తామన్నారు.

## భూకబ్జాకు పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్

**ఆదిలాబాద్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

మావల మండల కేంద్రంలో కబ్జాకు పాల్పడ్డ నగేష్‌ను గురువారం అరెస్ట్ చేసినట్లు సీఐ స్వామి పేర్కొన్నారు. గ్రామానికి చెందిన రమా దేవి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి నగేష్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# గోదావరి పుష్కరాలకు విస్తృతంగా ఏర్పాట్లు

### భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్ కేంద్ర బృందంతో కలిసి ఏర్పాట్ల పర్యవేక్షణ

**ముథోల్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

బాసరలో గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహిస్తామని భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ అన్నారు. పుష్కర ఏర్పాట్లను పర్యవేక్షంచేందుకు కేంద్రం బృందం గురువారం బాసరకు వచ్చింది. సబ్ కలెక్టర్‌తో కలిసి గోదావరి నది మొదటి, రెండో పుష్కర ఘాట్‌లను పరిశీలించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సబ్ కలెక్టర్ కేంద్ర బృందానికి తెలిపారు. పంచాయతీరాజ్, ఇంజినీరింగ్, ఆర్అండ్‌బీ అధికారులు సమన్వయం చేసుకుంటూ పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. భక్తుల రద్దీని అంచనా వేసుకుని సదుపాయాలు కల్పించేలా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు ఆర్కిటిక్ జ్యోత్స్న, కుషాల్ గోయల్, బాసర ఆలయ ఈవో అంజనాదేవి, ఏఈ శ్యాంసుందర్, తహసీల్దార్ పవన్‌చంద్ర, ఆర్ఐ అభిమన్యు, ఆలయ సూపరింటెండెంట్ శివరాజ్, పీఆర్వో నారాయణ పటేల్, ఎస్సై నవనీత్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎస్టీపీపీలో ఈఅండ్ఎం డైరెక్టర్ పర్యటన



**జైపూర్; జనవరి 8 (ప్రభాత సమాచారం)**

ఎస్టీపీపీలో గురువారం సింగరేణి ఈఅండ్ఎం డైరెక్టర్ తిరుమల్‌రావు పర్యటించారు. నూతనంగా నిర్మించనున్న 800 మెగా వాట్ల మరో యూనిట్‌తో పాటు సోలార్ ప్లాంటు విస్తరణ పనులను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. సోలార్ ప్లాంటు విస్తరణపై అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్టీపీపీ ఈడీ చిరంజీవి, జీఎం పీసీఎస్ నర్సింహరావు, జీఎం ఈఅండ్ఎం మదన్మోహన్, జీఎం సోలార్ సీతారాం, ఎస్ ఓటూ డైరెక్టర్ శేఖర్, ఏజీఎం సోలార్ శ్రీనివాస్, డీజీఎం పంతులతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. విధినిర్వహణలో రక్షణ జాగ్రత్తలు పాటించాలని మందమర్రి జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణతో కలిసి ఏరియాలోని కేకేఓసీని సింగరేణి డైరెక్టర్(ఈఅండ్ఎం) ఎం. తిరుమల్ రావు సందర్శించారు. వ్యూపాయింట్ నుంచి పని స్థలాలను పరిశీలించారు. ప్రాణహిత కాలనీ సమీపంలోని 28 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సోలార్ ప్లాంట్ జనరల్ మేనేజర్ బి.సీతారామం, జీఎం ఎస్ఓటు డైరె క్టర్ వై. విజయ శేఖర్ బాబు, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగ వతిఝా, ఎస్టీపీపీ ఏజీఎం శ్రీనివాస్, జీడీజీ సోలార్ కేశవరావు, డీవైఎ నరేశ్ పాల్గొన్నారు.

## ముళ్లపందిని చంపిన ఇద్దరి అరెస్ట్

**వేమనపల్లి, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

మండలంలోని జాజులపేట గ్రామ శివారు పంట చేలల్లోకి వచ్చిన ముళ్ల పందిని గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు హతమార్చారు. కళేబరాన్ని మంటల్లో కాల్చి ముక్కలుగా కోశారు. కుశ్నపల్లి అటవీ రేంజర్ దయాకర్‌కు అందిన సమాచారంతో ఒడ్డుగూడెం ఆటవీ సెక్షన్ అధికారి బేగ్, బీట్ అధికారి సాగర్, బేస్ క్యాంప్ వాచర్ వెంకటి గురువారం ఘటనా స్థలానికి వెళ్లారు. మాంసంతోపాటు ముళ్ల పందిని హతమార్చిన చౌదరి వెంకటి, మల్లయ్యను అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరిపై వన్యప్రాణి సంరక్షక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అటవీ రేంజర్ తెలిపారు. వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. వన్యప్రాణులను హతమార్చితే చర్యలు తప్పవన్నారు.

## పులుల గణనపై అవగాహన

**ఉట్నూర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

అఖిల భారత పులులు లెక్కింపు - 2026 కార్యక్రమంపై అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి ప్రియాంక గురువారం ఉట్నూర్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జంతు గణనపై విద్యార్థులు అవ గాహన పెంచుకోవాలన్నారు. ఈ సారి జంతు లెక్కింపులో విద్యార్థులకు సైతం అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో బీట్ అధికారి ప్రవీణ్, ఇంచార్జ్ ప్రిన్సిపల్ రాణి, అధ్యాపకులు నర్సింగ్‌రావు, కరుణాకర్, శ్రీకాంత్, రాజ్ కుమార్, శ్రీనివాస్, ప్రజ్ఞా, విద్యార్థులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో చిన్నారి అదృశ్యం

**కాగజ్‌నగర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో మండలంలోని పర్దాన్ గూడకు చెందిన గిరిజన యాచకురాలు తుమ్రం స్వరూపకు చెందిన ఐదేళ్ల పాప గురువారం అదృశ్యమైంది. స్వరూప భర్త జైలులో ఉండగా ఆమె ముగ్గురు పిల్లల పోషణ కోసం బస్టాండ్, తదితర ప్రాంతాల్లో యాచిస్తోంది. ఈ క్రమంలో మధ్యాహ్నం కాగజ్‌నగర్ బస్టాండ్‌కు పిల్లలతో కలిసి యాచించేందుకు వెళ్లింది. స్వరూప బస్సు ఎక్కి యాచిస్తుండగా పెద్ద కూతురు కృష్ణ వేణి బస్సు వెలిపల నిలబడి ఉంది. బస్సు నుంచి దిగి వచ్చి చూసేసరికి పాప కనిపించలేదు. బస్టాండ్ ఆవరణలో వెతికినా ఆచూకీ లభించలేదు. గుర్తు తెలియని వ్యక్తులు పాపను అపహరించారని పట్టణ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసింది. పోలీసులు సిబ్బందితో వచ్చి బస్టాండ్ ప్రాంతంలో వెతికినా పాప ఆచూకీ లభించలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చిట్ ఫండ్ సంస్థలపై ఫిర్యాదుల స్వీకరణ

**ఆదిలాబాద్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కనకదుర్గ చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ సభ్యుల వద్ద డబ్బులు తీసుకొని చెల్లించని చిట్ ఫండ్ సంస్థలపై ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని ఆదిలాబాద్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ చంద్రశేఖర్ తెలిపారు. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ కమిషనర్, ఆదిలాబాద్ జిల్లా రిజిస్ట్రార్ ప్రసూన ఆదేశాల మేరకు ఫిర్యాదులు తీసుకుంటున్నామన్నారు.

# లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

### ఆదివాసీలను అటవీ శాఖ అధికారుల వేధింపులపై కేంద్ర మంత్రికి వినతి

**ఆదిలాబాద్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

చట్ట బద్దత లేని లంబాడిలు ఎస్టీలు కాదని, కేంద్ర ప్రభుత్వం తొందరగా సుప్రీం కోర్టుకు అఫిడవిట్ దాకలు చెయ్యాలని మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఢిల్లీలో ఆదివాసీ తొమ్మిది తెగల ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యక్షులు చుంచు రామకృష్ణ, ఆధార్ సొసైటీ ట్రేజారర్ మెట్ల పాపయ్య, ఆదివాసీ అడ్వాకెట్ అసోసియేషన్ న్యాయవాదులు అరేం పాపారావు, వాసం ఆనంద్ లు కలిసి కేంద్ర గిరిజన శాఖ మంత్రి జ్యుయల్ ఒరం, సహాయ మంత్రి దుర్గాదాస్ ఉయకేని కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ... ఆర్టికల్ 342 ప్రకారం చట్టభద్దత లేని లంబాడిలను ఎస్టీలో కలపలేదని దానికి సంబందించిన ఆధారాలను, పార్లమెంట్ కమిటీల నివేదికలను మంత్రులకు అందజేశామన్నారు. ఈనెల 20వ తేదీన వచ్చే తీర్పు కేసు పురోగతిపై సుప్రీంకోర్టు న్యాయవాది అలాంకి రమేష్ తో చర్చించి, రాబోయే రోజుల్లో వ్యవహారించాల్సిన విషయాలపై చర్చించామని వెల్లడించారు.





### చికిత్స పొందుతున్న బాధితులను

## పరామర్శించిన ఎమ్మెల్యే

**నిర్మల్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**


హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్య కారణంగా చికిత్స పొందుతున్న నిర్మల్ జిల్లా చెందిన పలువురిని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరామర్శించారు. నియోజకవర్గంలోని సారంగాపూర్ మండలం జాం గ్రామానికి చెందిన మలుకుల భోజన్నతో పాటు కౌట్ల (బి) గ్రామ మాజీ సర్పంచ్ మోహన్ లను నిమ్స్ ఆసుపత్రిలో పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. పరామర్శించిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి, జాం గ్రామ సర్పంచ్ విలాస్‌తో పాటు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 11న ఉచిత మెగా వైద్య శిబిరం

**ఖానాపూర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ గ్రామంలో 11వ తేదీన తలపెట్టిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి కార్డియాలజీ, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్, యూరాలజీ, ఆప్తమాలజీ, న్యూరాలజీ, దంత వైద్యుల సేవలు ఉంటాయని అవసరమైన వారు ఈ సేవలను వినియోగించుకోవాలన్నారు. నిజామాబాద్, హైదరాబాద్ వెల్నెస్ సెంటర్‌ల నుంచి వైద్యులు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యులు వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు క్యాంపు నిర్వహించబడుతుందని తెలిపారు.

## చేడ్వాయి అడవిలో బెబ్బులి సంచారం



**పెంచికల్‌పేట్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

పెంచికల్‌పేట్ మండలంలోని చేడ్వాయి అటవీ ప్రాంతంలో బెబ్బులి సంచరిస్తున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. సమీప అటవీ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దరగపల్లి, చేడ్వాయి, పోతపల్లి, ఎర్రగుంట గ్రామాల ప్రజలు ఒంటరిగా పంట చేన్లకు వెళ్లకుండా గుంపులుగా వెళ్లాలన్నారు. పశువులను అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లవద్దన్నారు. పులి పాదముద్రలు గుర్తించిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అటవీ అధికారుల ఆధ్వర్యంలో సమీప గ్రామాల్లో డప్పు చాటింపు వేయించారు.

### అండర్-10 లాంగ్ జంప్‌లో

## రాష్ట్రస్థాయికి ఎంపిక

**ఖానాపూర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**



ఖానాపూర్ పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో మూడో తరగతి చదువుతున్న విద్యార్థిని ఈశా అండర్ -10 లాంగ్ జంప్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ మేరకు నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిపిన అథ్లెటిక్స్ కాంపిటీషన్ మీట్లో ఖానాపూర్ కు చెందిన చాకలి ఈశా ప్రతిభ కనబరిచింది. అండర్ -10 విభాగం లాంగ్ జంప్‌లో జిల్లాలో మొదటి స్థానం సాధించింది. జిల్లా నుండి రాష్ట్ర స్థాయి పోటీల్లో ఎంపికవడం పట్ల స్థానికులు, క్రీడాకారులు, హర్షం వ్యక్తం చేశారు.

# గిన్నెధరిలో అత్యల్పంగా 5.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు

**(ప్రభాత సమాచారం, ఉమ్మడి జిల్లా ప్రతినిధి)**

మంచిర్యాల జిల్లాలో గత రెండు మూడు రోజుల నుంచి చలి తీవ్రత మరింత పెరిగింది. రోజు రోజుకు కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతుండడంతో చలి వణికిస్తోంది. వృద్ధులు, పిల్లలు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జైపూర్ మండలంలో 9.3, కోటపల్లి, వేమనపల్లి మండలం నీల్వాయిలో9.5, జన్నారంలో 9.6, కోటపల్లి మండలం దేవులవాడ, భీమారం మండల కేంద్రంలో9.9, మందమర్రి మండలం అందుగులపేటలో 10.1 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. ఆయా ప్రాంతాల్లో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్టు జారీ చేసింది. జిల్లా అంతటా 11.8 డిగ్రీల కంటే తక్కువగానే కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో చలికి వణికిపోతున్నారు. సాయంత్రం 5గంటలు దాటితే చాలు చలి తీవ్రత పెరుగుతోంది. ఉదయం 9గంటలు దాటినా చలి ప్రభావం తగ్గడం లేదు. దీంతో బయటకు రావాలంటే జనాలు జంకుతున్నారు. చలి నుంచి ఉపశమనానికి కొందరు రాత్రి వేళ రోడ్ల పక్కన చలిమంటలు కాగుతు న్నారు. మరికొందరు ఉన్ని దుస్తులు ధరించి బయటకు వస్తున్నారు.

**కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాపై పంజా...**

ఏజెన్సీ ప్రాంతమైన కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాపై చలి పంజా విసరగా, ప్రజానీకం గజగజ వణికిపోతున్నది. ఉదయం 10 గంటలు దాటాక కూడా పొగమంచు తొలగడం లేదు. కొందరు వాహనదారులు తప్పనిసరి పరిస్థితుల్లో ఫ్లడ్ లైట్లు వేసుకొని ప్రయాణం సాగిస్తుండగా, మరికొందరు సూర్యుడు ఉదయించిన తర్వాతే ముందుకు సాగుతున్నారు. గురువారం ఉదయం తిర్యాణి మండలం గిన్నేధరిలో 5.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదుకాగా, గడ్డ కట్టుకుపోయే పరిస్థితి తలెత్తింది. సిర్పూ ర్(యు) మండలంలో 6.0, తిర్యాణిలో 6.3, కెరమెరిలో 7.6, వాంకిడిలో 8.2, ధనోరలో 8.8, ఆసిఫాబాద్‌లో 8.9, బెజ్జూర్‌లో 9.1, కాగజ్‌నగర్‌లో 9.7, రెబ్బెనలో 9.9, రవీంద్రనగర్‌లో 10.0, వంకులంలో 10.1, ఎల్కపల్లిలో 10.4, సిర్పూర్(టీ)లో



10.4, లోనవెల్లిలో 10.5, జంబుగాలో 10.5, కుంచెల్లిలో 10.6, దహెగాంలో 10.6, వెంక ట్రావుపేట్ 10.7, జైనూర్‌లో 11.2, కౌటాలలో 11.6, లింగాపూర్లో 12.5 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి




**ఉట్నూర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎంఎల్ఎస్ఏ ప్యానల్ అడ్వకేట్ జమీర్ ఖాన్ కోరారు. ఉట్నూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మండల లీగల్ సర్వీసెస్ అథరిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో రోడ్డు భద్రత కార్యాచరణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యానెల్ అడ్వకేట్ జమీర్ ఖాన్ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు నడపమని ఇస్తే వాహనాల ఓనర్ల పై కేసులు అవుతుందాన్నారు. చట్టాలు చాలా తీవ్రంగా ఉన్నందున వాహన చోదకులు నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు.. అనంతరం రోడ్డు భద్రత వారోత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పెందూరు ప్రభాకర్, చింతలగిరి పవార్ వసంత్ రావు కుడెల్లి అశోక్ విశాల్ జాదవ్ మాజీ ఎంపిపి జైవంత్ రావు ఉప సర్పంచ్ కాకర్ల భాస్కర్ పోలీసులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### ఇళ్ల నిర్మాణాన్ని

## అడ్డుకోవడం అన్యాయం

**ఆదిలాబాద్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా ఇళ్ల నిర్మాణాన్ని అటవీశాఖ అధికారులు అడ్డుకోవడం అన్యాయమని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్ అన్నారు. సీపీఎం కార్యాలయంలో గురువారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లడుతూ.. సాధ్నాలా మండలం దుబ్బగూడలో కోలాం గిరిజనులు ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా ఇళ్ల నిర్మాణాలను వారి పట్టా భూమిలో చేపడితే అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేసినా నిర్మించుకునేందుకు అటవీశాఖ అధికారులు అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ శాఖ అధికారుల తీరుపై ఓ ఉద్యమ కార్యాచరణ ఏర్పాటు చేసి ఉద్యమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు దర్శనాల మల్లేష్, లంకా రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

### ద్విచక్రవాహనంపై తప్పుడు

## నెంబర్‌ప్లేట్ నలుగురి అరెస్టు

**ఆదిలాబాద్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

ద్విచక్రవాహన్ని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా.. దానికి తప్పుడు నంబర్ ప్లేట్‌ను పెట్టి వినియోగించుకుంటున్న నలుగురిని గురువారం అరెస్టు చేసినట్లు టూటౌన్ ఇన్స్పెక్టర్ కె.నాగరాజు తెలిపారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన అబ్దుల్ రెహమాన్ 2016లో ద్విచక్రవాహనాన్ని తన స్నేహితుడు మంద చిన్నయ్య పేరిట కొనుగోలు చేశాడు. అనంతరం ఆ వాహనాన్ని ఆర్టీవో కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోలేదు. కొన్నాళ్లు ఆ వాహనాన్ని వినియోగించుకుని దాన్ని తన స్నేహితుడు అహ్మద్‌కు అప్పగించాడు. అహ్మద్ ఆ వాహనాన్ని షేక్ హబీబ్‌కు ఇచ్చాడు. పోలీసులు వాహనాల తనిఖీల్లో భాగంగా ఆ ద్విచక్రవాహనాన్ని పరిశీలించగా దానిపై తప్పుడు నెంబర్‌ప్లేట్‌ను గుర్తించినట్లు తెలిపారు. దీంతో ఆ నలుగురిపై చీటింగ్, ఫోర్జరీ కేసులు నమోదు చేసి అరెస్టు చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఇన్ స్పెక్టర్ పేర్కొన్నారు.

### పంటల వివరాలను

## నమోదు చేయించుకోవాలి

**జన్నారం, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

పంటల వివ రాలను రైతులు నమోదు చేయించుకోవాలని దేవునిగూడెం క్లస్టర్ ఏఈవో అక్రమ్ కోరారు. గురువారం మాట్లాడుతూ.. పంటల వివరాలను నమోదు చేయించుకోకపోతే ధాన్యాన్ని అమ్ముకునే వీలు ఉండదని రైతులు పంటలను నమోదు చేసుకోవాలన్నారు.



## సమస్యల పరిష్కారానికి కృషి

**నేరడిగొండ, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

అడ్డగోలు హామీలతో అంగన్వాడీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ విమర్శించారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండల కేంద్రంలోని తన నివా సంలో అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు కలిసి వినతిపత్రాన్ని అందించారు. అంగన్వాడీల సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. అసెంబ్లీలో సమస్యలు ప్రస్తావనకు తీసుకొస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంగన్వాడీ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## గుర్రపుడెక్కలో చిక్కి పశువులు మృతి

**నిర్మల్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని కురాన్నపేట్ కాలనీకి చెందిన పలువురి పశువులు మత్యువాతపడ్డాయి. గురువారం ఉదయం పశువులను ఎప్పటిలాగే మేతకు తీసుకెళ్లారు. సాయంత్రం ఇంటికి తిరిగొస్తున్న సమయంలో నీళ్లు తాగడానికి కురాన్నపేట చెరువులోకి దిగాయి. అందులో గుర్రపుడెక్క ఉండటంతో సుమారు 70కిపైగా పశువులు చిక్కు కుపోయాయి. స్థానికులు జేసీబీతో గుర్రపుడెక్కను కొంతమేర తొలగించ 60 పశువులు బయటకు రాగా, పది వరకు మత్యువాత పడ్డాయి.



# సదర్మాట్ బ్యారేజీ పనులను వేగవంతం చేయాలి

- త్వరలో ముఖ్యమంత్రి పర్యటన
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్,ఎస్పీ,అధికారులు





**మామడ, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

మామడ మండలం పొన్కల్ గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న సదర్మాట్ బ్యారేజీకి సంబంధించిన మిగిలి ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి కలెక్టర్ సదర్మాట్ బ్యారేజీని పరిశీలించారు. త్వరలో బ్యారేజీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో, కార్యక్రమ ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించారు. ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యారేజీ ఆయకట్టు మీద రహదారి పనులు పూర్తి చేయాలని తెలిపారు. బ్యారేజీ నిర్మాణం దాదాపు పూర్తయిందని, మిగిలి ఉన్న పనులను కూడా ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు ఎస్పీ సాయి కిరణ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి పాల్గొన్నారు.

# మార్లవాయిని సందర్శించి.. సమస్యలు తెలుసుకుని






**జైనూర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

మండలంలోని మార్లవాయిని ఎస్పీ నితికా పంత్ గురువారం సందర్శించి.. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కనక ప్రతిభ అధ్వర్యంలో ఆదివాసీలు ఎస్పీకి గిరిజన సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎస్పీ నితికా పంత్ హైమన్‌డార్ఫ్ దపంతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## బ్లాకెంట్లను పంపిణీ చేసిన ఎస్పీ నితికా పంత్

ఇందులో భాగంగా డార్ఫ్ దపంతులు ఆదివాసీలకు చేసిన సేవలను గ్రామస్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం ఎస్పీ డార్ఫ్ రీడింగ్ రూం, ఆశ్రమోన్నత పాఠశాల, వందేళ్ల చరిత్ర కలిగిన మర్రి చెట్టు తదితర ప్రాంతాలను సందిర్శించి అక్కడి పరిస్థితులు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం గ్రామస్థులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మహిళలకు బ్లాకెంట్లను పంపిణీ చేశారు. ఈ నెల 11న నిర్వహించనున్న డార్ఫ్ దపంతుల వర్ధంతి ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జైనూర్ సీఐ రమేశ్ ఎస్సై రవికుమార్, గ్రామపటేల్ ఆత్రం హన్మంత్‌రావ్, దేవిరి గణపత్ పాల్గొన్నారు.



# ప్రెసిడెంట్ గారూ ఎలా ఉన్నారు?

### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణను ఆత్మీయంగా పలకరించిన సీఎం రేవంత్ రెడ్డి

**ఆసిఫాబాద్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో గురువారం జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశానికి కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణ హాజరయ్యారు. ఈ సమావేశానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సుగుణ మర్యాదపూర్వకంగా పలకరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుగుణనను ఆత్మీయంగా "ఏమమ్మా ప్రెసిడెంట్ గారూ బాగున్నారా?" అంటూ పలకరించారు. సీఎం ఆత్మీయ స్వాగతంతో సుగుణ ముఖంలో చిరునవ్వు వెల్లివిరిసింది. సమావేశం అనంతరం సీఎంతో భేటీ అయిన సుగుణ జిల్లా అభివృద్ధి, గిరిజన ప్రాంతాల సమస్యలు, ప్రజల సంక్షమ పథకాలు, రోడ్లు, తాగునీరు, ఉపాధి హామీ వంటి కీలక అంశాలపై సుగుణ ముఖ్యమంత్రితో చర్చించారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు సంబంధించి ప్రజలకు అవసరమైన పలు అభివృద్ధి పనులపై సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



# ఘనంగా భీమన్న దేవర జెండా పండగ

**బెజ్జూర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

బెజ్జూరు మండల కేంద్రంతో పాటు ముంజంపల్లి, బారెగూడ గ్రామాల్లో గురువారం ఆదివాసీ కోలావార్, మన్నెవార్ల సంఘం ఆధ్వర్యంలో భీమన్న దేవర జెండా పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామదేవతలకు నైవేద్యం సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామ్మోహన్, ఎంఈవో సునీత, ఎస్సై సర్తాజ్ పాషా, సర్పంచ్‌లు సరోజ, బానయ్య, ఉప సర్పంచ్ ఆదర్శ, నాయకులు అమీరుద్దీన్, సతీష్, పెంకటేష్, పెంటయ్య, పొన్నాజీ, తిరుపతి, జాకీర్, నీరజ తదితరులు పాల్గొన్నారు. దహెగాం మండల కేంద్రంతో పాటు హత్తిని, కుంచవెల్లి, చంద్రపల్లి, లగ్గాం, బీబ్రా, పార్వతిపేట, చిన్న అయినం గ్రామాల్లో గురువారం ఆదివాసీ కోలావార్ మన్నెవార్ సంఘం ఆధ్వర్యంలో భీమదేవర జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయ ప్రకారం పూజలు నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సుధాకర్, సర్పంచ్ జయలక్ష్మి, మల్లేష్, సత్తన్న, రోషన్, రోహిత్, ధనుంజయ్, రమేష్, చందుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### చెన్నూర్ మార్కెట్ కమిటీ

# చైర్మన్‌గా మహేష్ ప్రసాద్ తివారి

**చెన్నూర్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**



చెన్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌ని నియమిస్తూ గురువారం కమిషనర్ ఆఫ్ డైరెక్టర్ మార్కెటింగ్ నుంచి చెన్నూర్ మార్కెట్ కమిటీ కార్యాలయానికి ఉత్తర్వులు అందినట్లు సమాచారం. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కోటపల్లి మండల నాగంపేట కు చెందిన మహేష్ ప్రసాద్ తివారిని నియమించారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన మహేష్ ప్రసాద్ కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. మహేష్ ప్రసాద్ తివారికి మార్కెట్ కమిటీ లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నిర్మల్ పట్టణ సీఐగా నైలు నాయక్



**నిర్మల్, జనవరి 8 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణ సీఐగా నైలు నాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా విధులు నిర్వహించిన ప్రవీణ్ కుమార్ భైంసా రూరల్ సీఐగా బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన సీఐని ఎస్ఐలు, సిబ్బంది అభినందించారు.